జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 122 | హైదరాబాద్, జులై 16 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## తెలంగాణలో...
# ఇదో సరికొత్త 'పవర్' వార్..

### కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టేందుకు కేటీఆర్ మార్క్ వ్యూహం..!



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: :తెలంగాణ రాజకీయాల్లో కరెంట్ వార్ మరింత హీటెక్కిస్తోంది.. పవర్‌తో పవర్‌లోకి రావాలని కాంగ్రెస్.. అదే పవర్ మంటలతో కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టాలని బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ.. ఇటు అధికార పార్టీ బీఆర్ఎస్.. అటు ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ దూసుకెళ్తున్నాయి.. ఈ క్రమంలో.. మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. కాంగ్రెస్ కి మద్దతు ఇస్తే ఉచిత విద్యుత్ రద్దవుతుందంటూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రైతన్నలకు మూడు గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానంపైన ప్రతి గ్రామంలో చర్చ జరగాలి.. ఇదే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ నాయకులకు పిలుపు ఇచ్చారు. ఇదే విషయంపై బిఅర్ఎస్ పార్టీ శ్రేణులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి కేటీఆర్ ప్రజలకు వివరించాలని.. నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల17 నుంచి పది రోజులపాటు రైతు సమావేశాలు జరిపి కాంగ్రెస్ కరెంటు కుట్రలపై ప్రతి గ్రామంలో చర్చ జరపాలన్నారు. ప్రతి రైతు వేదికల వద్ద రైతు సమావేశాలు పెట్టి మూడు పంటలు టీఆర్ఎస్ నినాదం - మూడు గంటల కరెంటు కాంగ్రెస్ విధానం పేరిట ఈ సమావేశాల్లో చర్చించాలని బిఅర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ ఆదేశాలిచ్చారు. ఎకరానికి గంట విద్యుత్‌చాలన్న కాంగ్రెస్ నేతల మాటలు రైతులను అవమానించడమేనని.. రైతులను అవమానించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పేలా తీర్మానాలు చెయ్యాలని మంత్రి కేటీఆర్ సూచించారు. 24 గంటల ఉచిత విద్యుత్తు వద్దన్న రైతు వ్యతిరేక కాంగ్రెస్ కుట్రను రైతాంగానికి వివరించాలని.. కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా..? కరెంట్ వెలుగుల బిఆర్ఎస్ కావాలా..? తెలంగాణ రైతులు తెల్చుకోనేలా అవగాహన కల్పించాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. అయితే, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఇటీవల నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన మంత్రి కేటీఆర్.. ఇప్పుడు రైతు సమావేశాలు నిర్వహించేలా కొత్త కార్యాచరణ ప్రారంభించడం.. కరెంట్ వార్ ఇప్పటితో ముగిసేలా లేదని.. మున్ముందు మరింత రాజుకునే అవకాశం లేక పోలేదని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

# సితార్, పోచంపల్లి చీర..

### ఫ్రాన్స్ అధ్యక్ష దంపతులకు గిఫ్ట్‌లు ఇచ్చిన ప్రధాని మోడీ..



ఫ్రాన్స్:ప్రజాపాలన ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటన బిజిబిజీగా కొనసాగింది. బాస్టిల్ డే పరేడ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రధాని మోడీ.. భారత్-ఫ్రాన్స్ మధ్య సంబధాలు, పరస్పర సహకారం.. తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ.. పలు ఆశ్చర్యకర బహుమతులతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ దంపతులను, అక్కడి ప్రధానిని ఆశ్చర్యపర్చారు. విందు అనంతరం ప్రధాని మోడీ.. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు శాండల్‌వుడ్ సితార్ ను బహుమతిగా అందించారు. ఈ సంగీత వాయిద్యం (వీణ) సితార్ స్వచ్ఛమైన చందనంతో తయారుచేశారు. స్వచ్ఛమైన గంధపు చెక్కలతో.. అందంగా తయారుచేసిన ఈ వీణపై సరస్వతీ దేవి చిత్రాలను, గణేశుడి ప్రతిమను రూపొందించారు. అంతేకాకుండా భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా.. నెమలి లాంటి శిల్పాలతో అందంగా తయారుచేశారు.

## ఎస్పీ కీలక నేత అజాంఖాన్‌కు రెండేళ్ల జైలు శిక్ష..!

ఢిల్లీ: ద్వేషపూరిత ప్రసంగం కేసులో ఎస్పీ నేత అజాంఖాన్‌ను కోర్టు దోషిగా తేల్చింది. కోర్టు అజాంఖాన్‌కు రెండేళ్ల జైలుశిక్ష, రూ. 2500 జరిమానా విధించింది. శిక్షపై అజాంఖాన్ తరపు న్యాయవాది, ప్రాసిక్యూషన్ తరపు వాదనలు వినిపించారు. ఏప్రిల్ 18, 2019న ధమర గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ తర్వాత ఏడీఓ కో ఆపరేటివ్ అనిల్ చౌహాన్ షాజాద్‌నగర్‌లో అజాంఖాన్‌పై కేసు పెట్టారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు
# వేతనాలు పెంపు



హైదరాబాద్ :ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు గుడ్‌న్యూస్ తెలిపింది . కార్మికులకు పెంచిన వేతనాలు ఈ నెల నుంచే అందజేయనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. శనివారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జరిగిన జిల్లా విద్యాశాఖాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు.వేతనాలను పెంచడం వల్ల ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న 54,201 మంది కుక్-కమ్ హెల్పర్లకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. పెంచిన వేతనాల వల్ల సంవత్సరానికి రూ. 108 .40 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ఆదేశించారు. (మిగతా 2లో..)

## రాష్ట్రంలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీ..!




హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. 22 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీడీఎంఏ నుంచి జీహెచ్‌ఎంసీకి బీ గీతను బదిలీ చేసింది. సీడీఎంఏ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌గా టీ మోహనకృష్ణ రెడ్డిని నియమించింది. బడంగ్‌పేట మున్సిపల్ కమిషనర్‌గా బీ సుమన్‌రావు, రామగుండం కార్పొరేషన్ కమిషనర్‌గా సీహెచ్ నాగేశ్వర్‌గా బదిలీ చేసింది.పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్‌కు ఉద్యోగోన్నతి కల్పిస్తూ.. తుర్కయాంజల్ కమిషనర్‌గా నియమించింది. జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌గా కే నారాయణరావుగా బదిలీ చేయగా.. దమ్మాయిగూడ కమిషనర్ ఏ స్వామికి ఉద్యోన్నతి కల్పిస్తూ పాల్వంచ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించింది. మిర్యాలగూడ కమిషనర్ పీ రవీంద్ర సాగర్‌కు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఇబ్రహీంపట్నం కమిషనర్‌గా బదిలీ చేసింది. జీ రాజేంద్ర కుమార్‌ను నగరం కమిషనర్‌గా, పోచారం అసిస్టెంట్ కమిషనర్ ఏ సురేష్‌ను జీహెచ్‌ఎంసీకి, ఎండీ సాబీర్ అలీని ఘట్కేసర్ కమిషనర్‌గా నియమించింది.ఎంపీ పూర్ణచందర్‌రెడ్డిని మిర్యాలగూడ, ఎస్ రవీంద్రరెడ్డిని పెద్దఅంబర్‌పేట, బీ సత్యనారాయణరెడ్డిని ఖమ్మం, కే వేణుమాధవ్‌ను నందికొండ, పీ వేమన్‌రెడ్డిని పోచారం కమిషనర్‌గా బదిలీ చేసింది. ఆర్ త్రయంబకేశ్వర్‌ను రామగుండం డిప్యూటీ కమిషనర్‌గా, ఎస్ రాజమల్లయ్యను దమ్మాయిగూడ కమిషనర్‌గా నియమించింది. ఇబ్రహీంపట్నం కమిషనర్ మహ్మద్ యూసఫ్‌ను పదోన్నతిపై జీహెచ్‌ఎంసీకి పంపింది. ఆర్ రాజశేఖర్‌ను హుస్నాబాద్‌కు ఏ వెంకటేశ్‌ను కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్‌గా, మీర్‌పేట కమిషనర్‌గా ఏ వాణి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే..

### 24 గంటల కరెంట్ ఇచ్చేది మేమే: రేవంత్, భట్టి విక్రమార్క



హైదరాబాద్ : ప్రజాపాలన ప్రతినిధి: ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలన్నీ రైతులకు ఉచిత విద్యుత్ అంశం చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ విషయంపైనే గత కొన్ని రోజులుగా అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తానా సభల్లో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంశంపై రేవంత్ మాటలపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో తన మాటలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి అధికార పార్టీ ఆరోపణలను తిప్పికొడుతున్నారు. తాజాగా ఈ విషయంపై మరోసారి స్పందించారు టీపీసీసీ అధ్యక్షులు. ఈ మేరకు ఆసక్తికర ట్వీట్ చేశారు. 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తుంది. కేసీఆర్ కరెంటు అవినీతిని అంతం చేస్తుంది' అని రేవంత్ రెడ్డి రాసుకొచ్చిరు. తద్వారా రైతులకు 24 గంటల కరెంట్ విద్యుత్‌పై జరుగుతోన్న ప్రచారాన్ని మరోసారి తిప్పికొట్టే ప్రయత్నం చేశారు రేవంత్. మరోవైపు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కూడా ఈ అంశంపై స్పందించారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని స్పష్టం చేశారు. 'దేశంలో ఎక్కడ ఫ్రీ పవర్ ఇస్తున్నా అది కాంగ్రెస్ ఘనతే. బీఆర్ఎస్ లీడర్స్ గాలి మాటలు మాట్లాడుతున్నారు. తెలంగాణకు కరెంట్ కష్టాలు రాకూడదనే విభజన టైమ్‌లో 53శాతం విద్యుత్ కేటాయించారు. ఇప్పుడున్న పవర్ ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ కట్టినవే. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక చేసిందేమీ లేదు ' అంటూ భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## స్వదేశానికి రండి..
## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

### ఎన్నారైలకు ఎమ్మెల్సీ కవిత పిలుపు



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి::స్వదేశానికి వచ్చి తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రవాసీ భారతీయులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. భారత్‌లో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా నిలిచిందని, గత తొమ్మిదేళ్లలో 47 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అన్ని సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో భారత జాగృతి ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ప్రవాసీ తెలంగాణ వాసులు, జాగృతి కార్యకర్తలతో కలిసి కవిత బోనంతో స్థానిక దేవాలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో కవిత మాట్లాడుతూ దేశంలో రెండు ఐటీ ఉద్యోగాలు ఉంటే.. అందులో ఒకటి తెలంగాణలోనే ఉంటుందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ నాటికి ఐటీ పరిశ్రమలో తెలంగాణలో3.5 లక్షల ఉద్యోగాలు ఉంటే ఇప్పుడు 9.5 లక్షలకుపైగా ఉన్నాయని వివరించారు. (మిగతా 5లో..)

జై భీమ్
మీరెంతో మీకంత - మేమెంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే | జై భీమ్ | జై బహుజన్ | జై భారత్

## టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి శ్రీనివాస రెడ్డి నియమించటం పట్ల కాంగ్రెస్ పార్టీ సంబరాలు



మధిర జూలై 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు వైఎస్సార్ సర్కిల్లో ఏర్పాటు చేసినకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా నియమించటం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో వైయస్సార్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు లికోటా రాంబాబుఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రచార కమిటీ కో చైర్మన్ గా నియమించినందుకు టీపీసిసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి శాసనసభాపక్ష నాయకుడు లిమల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ మరియు వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



మంచిర్యాల టౌన్, జూలై 15, ప్రజాపాలన: గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పంచాయతీ కార్మికుల నిరవధిక పదవ రోజు మందమర్రి సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తానని 1వ కేటగిరి వేతనం చెల్లిస్తానని కాంట్రాక్ట్ సిబ్బంది అసలు ఉండారనీ పంచాయతీ కార్మికులు సఫాయి కార్మికులు దేవుళ్ళతో సమానం అంటూ వారికి వేతనాలు పెంచాలని సమ్మె చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. వేతనాలు పెంచమంటే మల్టీపర్పస్ పేరుతో కార్మికులపై మోయలేని పనిభారం మోపడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రభుత్వాని ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాస్ వనం సత్యనారాయణ బండారి రాజేశం సిపిఐ సీనియర్ నాయకులు రాయబారపు వెంకన్న జెట్టి మల్లయ్య ఎండి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీరందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే ఆత్రం సక్కు



ఆసిఫాబాద్ జిల్లా జులై15 (ప్రజాపాలన,ప్రతినిధి) : రైతులకు చివరి ఆయకట్టు వరకు నిరంధించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని వట్టి వాగు ప్రాజెక్టు నుండి ఎమ్మెల్యే నీళ్లు విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వట్టి వాగు ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు వరకు నిరంధించడమే లక్షమన్నారు. ప్రస్తుతం కొంత వర్షపాతం పరిస్థితులు ఉన్నప్పటికీ పత్తి పంటకు ప్రస్తుత వర్షాలు సరిపోతాయని, వరి పంటకు కాలువ నీటిని, వినియోగించుకోవాలని అన్నారు. ఎక్కడైనా పూడికతీత అవసరమైతే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సాధ్యమైనంత వరకు ఎప్పటికప్పుడు పూడిక తీత పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, ఇరిగేషన్ ఈఈ గుణవంత్ రావు, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, వైస్ ఎంపీపీ పెంటయ్య, సర్పంచులు భీమేష్, బాపురావు, దినకర్, శంకర్, షేక్ జానీ,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్

మేడిపల్లి, జూలై 15 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ సర్కిల్లో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోజ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఉప్పల్ డిసి అరుణ కుమారి మరియు వివిధ విభాగాల అధికారులతో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ మొదటగా నాగోల్ సెకండరీ కలెక్షన్ ట్రాన్స్ఫర్ పాయింట్ ను సందర్శించారు.



తదనంతరం చిలుకానగర్ మరియు ఉప్పల్ డివిజన్ కు సంబంధించిన బీరప్పగడ్డ ,ప్రశాంత్ నగర్, శ్రీనగర్ కాలనీ, చిలుక నగర్ ప్రాంతాలలో జీ.వీ.పీ లను తనిఖీ చేశారు. అందులో భాగంగా రోజువారి నిత్యం నిర్వహిస్తున్న పారిశుద్ధ్య నిర్వహణ మరియు అమలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. జీ.వీ.పీ పాయింట్ల విషయమై అవి ఏర్పడటానికి గల కారణాలు మరియు అవి తొలగించడానికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత ఎస్.ఎఫ్.ఎ లను జవాన్లను మరియు స్వచ్ఛ ఆటో వారిని, ఇంటి యజమానులను వివరాలు అడిగి తెలుసుకున్నారు , ఆటో డ్రైవర్ల లాగ్ బుక్ లను తనిఖీ చేశారు. స్వచ్ఛ ఆటో వారికి చెత్త ఇవ్వడానికి నిరాకరించిన కొంతమంది ఇంటి యజమానులకు అవగాహన కలిపించి చెత్తను ఆరు బయట మరియు ఖాళీ ప్రదేశాల్లో ,నాళాల్లో మరియు జీ.వి .ల వద్ద పడవేయకూడదని రోజు స్వచ్ఛ ఆటో వారికే తమ చెత్త అందించవలసినదిగా అవగాహన కల్పించారు. ఆటో వారి హాజరు విషయము మరియు వారి ప్రవర్తన విషయము మరియు రోజువారీగా వీధులు శుభ్రం చేస్తున్న వివరాలను కాలనీ వారిని మరియు కాలనీ అసోసియేషన్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఇంటి యజమాలను అడిగి తెలుసుకున్నారు. మరియు పారిశుద్ధ్య కార్మికుల పరిచయం బుక్ లను పరిశీలించారు. తదనంతరం ఇటీవల ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన చిలుక నగర్ వార్డు కార్యాలయాన్ని సందర్శించారు .వార్డు కార్యాలయంలో పారిశుద్ధ్య పనుల విషయమై అధికారి మరియు సంబంధిత సిబ్బందితో మరియు ఇతర విభాగపు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ రంజిత్ కుమార్ మరియు వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ జేవియ నాయక్ ,డి ఈ .సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చందన, నీలిమ, మరియు వెంకటేష్ గారు, మరియు సానిటరీ సూపర్వైజర్ లు సానిటరీ జవాన్లు ఎస్ .ఎఫ్. ఏ లు ,రాంకీ విభాగము నుండి కలెక్షన్ అండ్ ట్రాన్స్పోర్ట్ హెడ్ సత్య మరియు ఎల్బీనగర్ జోనల్ హెడ్ రవి నాయక్ పాల్గొన్నారు.

# తెలంగాణపై కేంద్రం కక్ష్య సాధింపు

## చేవెళ్ల పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి



చేవెళ్ళ జులై 15(ప్రజాపాలన): చేవెళ్ల మండలకేంద్రం కె జిఆర్ గార్డెన్ లో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి లతో కలిసి ఎంపీ రంజిత్ రెడ్డి విలేకరుల సమావేశంలో నిర్వహించివారు. ఎంపి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి విషయంలో తెలంగాణపై కేంద్రం కక్ష సాధింపుకు పాల్పడుతుందన్నారు. రైతుల క్షమం కోరుతున్నారా..! కక్ష సాధింపుతో ప్రాజెక్టులు అడ్డుకుంటారా...! అని బిజెపి కాంగ్రెస్ పార్టీలపై ఆయన ఫైర్ అయ్యారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తే..! బిజెపి పార్టీ గ్రీన్ "ట్రిబ్యునల్ లో" పర్యావరణ పర్మిషన్లు ఇవ్వక పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు ఎటు కాకుండా బిజెపి కాంగ్రెస్ పార్టీలు సమితి తల్లి ప్రేమ చూపుతున్నాయన్నారు. ఈ పార్టీలు అడ్డుకోకుంటే ఇది వరకే పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తియ్యేవన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో లక్ష ఎకరాలకు సాగు నీళ్లు లేవు. బిఆర్ఎస్ పార్టీ జాతీయ స్థాయిలో బలపడుతుందని జీర్ణించుకోలేక తెలంగాణలోని ప్రాజెక్టుల అభివృద్ధికి అడుగడుగున ఆటంకం కల్పిస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించాలని చాలా రోజుల నుండి కేంద్ర ప్రభుత్వంను కోరడం జరుగుతుంది. నిధులు ఇవ్వకుండా పనులు జరగకుండా ప్రాజెక్టు అడ్డుకుంటూ జిల్లా రైతుల నోట్లో మట్టికోడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ ను చూసి జాతీయ పార్టీలు బయపడు తున్నాయన్నారు. కేసీఆర్ ను ఎదురుక్కొలేక తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవడం తెలంగాణ రైతాంగాన్ని ఏడిపించడం సమాజసం కాదు అన్నారు. కెసిఆర్ పై తెలంగాణ రాష్ట్రంపై ఎన్ని కుట్రలు చేసినా జాతీయ స్థాయిలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి ఎంపిపి మల్గారి విజయలక్ష్మి వెంకటేశ్వర రెడ్డి చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దల ప్రభాకర్ మహేందర్ రెడ్డి మొయినాబాద్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు దేవరంపల్లి సర్పంచ్ నరహరి రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ ఫయాజ్ మల్లారెడ్డి నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం




మంచిర్యాల టౌన్, జూలై 15, ప్రజాపాలన : బీసీ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం పట్టణంలోని హెచ్ బీ ఫంక్షన్ హాల్ లో శనివారం జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో బీసీల పాత్ర అనే అంశంపై నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలు వెనుకబడిన వారు కాదని వెనుక బడేసిన వాళ్లని పూలే చూపిన మార్గంలో అణగారిన బడుగు బలహీనవర్గాల వారు విద్యా ఉద్యోగ రాజకీయాలలో ముందంజలో ఉండాలని మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ ఎమ్మెల్యేలు ఎన్నుకోవటానికి బడి గుడి రచ్చబండ చర్చలలో బీసీ వాదం ముందుకు వచ్చే విధంగా బీసీ కుల సంఘాల సంఘాలన్నీ ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రమణ మాట్లాడుతూ దళిత గిరిజన సోదరులు మిలిటెంట్ పోరాటం చేస్తూ ఎదిగారని కానీ బీసీలు సమాజంలో నలిగిపోతున్నారని బీసీలు శాసించే స్థితిలో ఉన్నా కూడా ఆశించే స్థితి బీసీలలో ఉందని జన బలం ఉన్నా కూడా ఐకమత్యం కొరబడిందని కాబట్టి అన్ని బీసీ కుల సంఘాల లో ఉన్న నాయకులు ఆశావాదులు అందరూ ఐక్యమైతే మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ ఎమ్మెల్యేలు చూడడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్ బిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఐలయ్య ప్రముఖ న్యాయవాది కర్రే లచ్చన్న ప్రైవేట్ విద్య సంస్థల అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ సీనియర్ బీసీ నాయకులు తుల మధుసూదన్ రావు బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బద్రి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టల మల్లేష్ మంచర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

### 10వ రోజు దీక్షలో,"పచ్చి గడ్డి తింటూ నిరసన"



ఆసిఫాబాద్ జిల్లా జూలై 15 (ప్రజాపాలన,ప్రతినిధి) : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత పది రోజులుగా జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేస్తున్న స్పందన లేకపోవడంతో ప్రభుత్వం తీరును నివసిస్తూ శనివారం దీక్ష శిబిరంలో పచ్చగడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా మరింత పోరాటాలు చేస్తామన్నారు. 10వ రోజు దీక్షలో అంగన్వాడి టీచర్లు జంగు భాయ్, తారా, వనిత,లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మాట్ల రాజు,నాగేశ్వర్, ఎస్.కె షబ్బీర్, కైలాస్, సమ్మయ్య విట్టు యమునా, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని, పర్యవేక్షణ పెంచాలని సూచించారు. పాఠశాల విద్యలో ప్రధానంగా ప్రాథమిక స్థాయిలో చోటు చేసుకున్న అభ్యసన సంక్షోభాన్ని నివారించి తరగతి వారిగా భాషా, గణితాల సామర్థ్యాలను సాధించేందుకు తొలి మెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. తొలిమెట్టును విజయవంతంగా అమలుచేసేందుకు ఈ సంవత్సరం ప్రత్యేకంగా వార్షిక ప్రణాలికను విడుదల చేస్తున్నామని తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఉన్న కనీస సామర్థ్యాలను గుర్తించేందుకు ఈ సంవత్సరం నుంచి ప్రతీ ఏటా స్టేట్ లెవెల్ అచీవ్ మెంట్ సర్వే నిర్వహించనున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సర్వే ఫలితాల ఆధారంగా భవిష్యత్ లో చర్యలు చేపట్టనున్నామని మంత్రి వివరించారు. పదవతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మన ఊరు- మన బడి పనులను పూర్తి చేయాలి

మన ఊరు- మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సబితా ఆదేశాలు జారీ చేశారు. కోటి రూపాయల కన్నా ఎక్కువ వ్యయమయ్యే పనులను పాఠశాల నిర్వహణ కమిటీలకు (ఎస్.ఎం.సి) అప్పగించి పనులను పూర్తి చేయాలన్నారు. పలు జిల్లాల్లో విద్యార్థులకు అందజేయాల్సిన ఏకరూప దుస్తులు అందలేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, మరో వారం రోజుల్లోగా అందజేయకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు



ఇబ్రహీంపట్నం జూలై తేది 15 ప్రజాపాలన ప్రతినిధి: విద్యార్థి దశనుండే గ్రంథాలయాలకు వెళ్లి పాఠ్యపుస్తకాలు అలవర్చుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్య వెంకట రమణ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వార్షికోత్సవాలు నేటితో ముగిసాయి. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన ముగింపు సమావేశంలో ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించిన పడమటి అన్విత రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం రీడింగ్ కార్నర్లను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ప్రతిరోజు గ్రంథాలయ తరగతికి విద్యార్థులు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకుంటున్నారని అన్నారు. మన ఊరు- మనబడితోపాఠశాల రూపురేఖలు మారుతున్నాయని ప్రైవేటు ను అధిగమించి అభివృద్ధిని సాధిస్తున్నారని చెప్పారు. పర్వతరోహకురాలు పడమటి అన్విత రెడ్డి మాట్లాడుతూ. అమ్మాయిలు ఏ రంగంలో కూడా అబ్బాయిలకు తీసిపోరని ఆత్మవిశ్వాసంతో అడుగు ముందు వేయాలని సూచించారు. బీద రైతు కుటుంబానికి చెందిన అమ్మాయి పర్వతోరోహను ఇష్టంగా చేపట్టి ఎవరెస్టు శిఖరంపై సగర్వంగా భారతీయ జెండాను ఎగరవేస్తానని తెలంగాణ ఖ్యాతిని చాటాలని ఆనందంగా చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు ఝాన్సీ. ఉప సర్పంచ్ భగీరథ. విద్యా కమిటీ చైర్మన్ మస్రత్ జహా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీపీ అరిగేల మల్లికార్జున్



ఆసిఫాబాద్ జిల్లా జూలై 15 (ప్రజాపాలన,ప్రతినిధి) : రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్ తో కలిసి రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని ఈదుల వాడ గ్రామపంచాయతీలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను అభివృద్ధి పరచడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, సర్పంచ్ బూసి భీమేష్, రైతులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆయుధం ఓటు

## పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివ భాగ్య రావు బహుజన్...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): దోపిడీ వర్గానికి గురవుతున్న వారు ప్రెస్ మీట్ లు ,పోరాటాలు చేసే కంటే వారి ఓటును వారు వారికోసం పనిచేసే వారికి వారి ఓటును ఏసుకోగలిగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె శివ భాగ్య రావు బహుజన్. మహనీయుడు అంబేద్కర్ కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని శక్తిగా మలుచుకుని మన కొరకు పోరాడే వారికి అందలం ఎక్కేలా ఆ ఓటును ఉపయోగిస్తే అంబేద్కర్ కలలు గన్న బహుజన రాజ్యాధికారం సాధించవచ్చన్నారు. బహుజనులు అందరూ ఐకమత్యంగా ఏకతాటి పైకి వచ్చి అంబేద్కర్ ఆశయాల కోసం ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.అల్ప సంఖ్యాకులైన వారు బహుజనులపై స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి పాలకులుగా ఉంటే బహుజనులకు న్యాయం ఎలా జరుగుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం ఎవరెంత మందో వారికి అంతే దామాషా ప్రకారం రిజర్వేషన్లు, రిప్రజెంటేషన్లు దక్కాలన్నారు. మన హక్కులు మనం సాధించాలంటే ఓటు తిరుగులేని ఆయుధం అని,మహనీయుడు అంబేద్కర్ మనకిచ్చిన వరం ఓటు అని అన్నారు.ఎన్ని ప్రెస్ మీట్ లు పెట్టినా, పోరాటాలు చేసినా రాజ్యాధికారం దక్కేది ఒక్క ఓటు తోటే అని బహుజనులు మరువొద్దని ఆయన పిలుపునిచ్చారు.

## నూతన సాంప్రదాయానికి తెరలేపిన సాయిధరమ్‌తేజ




ఉపాలయంలో హారతి ఇచ్చిన సాయి

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): దేవునికి భక్తునికి మధ్యలో ఈ పూజారులు,పాస్టర్లు, మౌలాలీలు వీళ్ళందరూ అవసరమా అనే దృక్పథంతో నూతన సాంప్రదాయానికి సాయిధర్మతేజ్ తెరలేపారా అని ప్రజలందరు చర్చించుకుంటున్నారు.కొన్ని రోజుల క్రితం శ్రీకాళహస్తి ఆలయాన్ని సందర్శించిన సినిమా హీరో సాయి ధరమ్ తేజ్ సుబ్రహ్మణ్య స్వామి వారికి స్వయంగా హారతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఆలయం లో పూజారులు హారతి ఇవ్వడం ఆచారంగా ఇప్పటి వరకు కొనసాగుతుండగా, దేవుడికి భక్తుడికి మధ్య అనుసంధానంగా ఎవరి అవసరం లేదని, అన్ని మతాలలో ఇలాగే మధ్యవర్తుల లాంటి వారి అవసరం లేకుండా మనమే స్వయంగా ధూప దీప నైవేద్యాలు సమర్పించుకుంటే భక్తి, ముక్తి దొరుకుతుందన్నది సాయి ధరమ్ తేజ్ చర్యల ద్వారా ప్రస్ఫుటమయ్యాయని పలువురు చర్చించుకుంటున్నారు. సాయిధరమ్ తేజ్ చేసిన చర్య పట్ల ప్రజలందరూ స్వాగతిస్తున్నారు.భగవంతునికి, భక్తునికి మధ్య అనుసంధానంగా ఎవరు ఉండకుండా అన్ని మతాల వారు దీన్ని ఆదర్శంగా తీసుకొంటే బావుంటుందని పలువురు భావిస్తున్నారు.

## శ్రీ గంగాభవాని అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్



మేడిపల్లి, జూలై 15 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ చిన్న చెరువు పక్కన నెలకొన్న శ్రీ గంగాభవాని ఆలయంలో జరిగిన అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు దీటీ మల్లయ్య, పూస సత్తయ్య, కాపర్తి మోహన్ కృష్ణ, గంగాధర్ బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, మేకల హనుమంత్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి,మధుసూధన్ రెడ్డి,కొప్పు నర్సింగ్ రావు,శంకర్ అన్న,శ్రీకాంత్ గౌడ్, వెంపటి శ్రీను,ఆలే రమేష్ ,ప్రశాంత్ గౌడ్,మనీష్,మధు,రఘు, మహేందర్, సాగర్, రవి, నందు, మల్లేష్, విశాల్, నధిమ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు




ఎర్రిపాలెం జూలై 15 దాన్ని వార్తలు ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో చిన్న తిరుపతి గా పిలవబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శనివారం నాడు గోవింద నామ స్వామి తో అధిక సంఖ్యలో శనివారం నాడు భక్తులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించి అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తెలంగాణ లో ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న జమలాపురం గ్రామంలో తెలంగాణ చిన్న తిరుపతి భావిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి భక్తుడు అనుకున్న కోరికలు ఇస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం మన ప్రాంతంలో స్వామివారి ఉండటం మన అదృష్టంగా భావిస్తూ ప్రతి ఒక్కరు ఈ దేవాలయమును స్వామిని దర్శించుకుని ఆ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రుడైన కాగలరు ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

## మిలీనియం పాఠశాలలో ఘనంగా బోనాల జాతర



మధిర రూరల్ జూలై 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు స్థానిక జీవి అకాడమీ ఆధ్వర్యంలో మిలీనియం పాఠశాలలో శనివారం బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేవిధంగా అనేక వేషధారణలతో అలరించారు. ముఖ్యంగా పోతురాజు, అమ్మవారి వేషధాలతో అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు కోలాట నృత్యాలు ప్రదర్శించి తెలంగాణ సంస్కృతిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, బ్రాంచ్ హెడ్ ఎస్.రాజేశ్వరి మాట్లాడుతూ బోనం అంటే భోజనం అని అమ్మవారిని కి బోనం సమర్పించే పండుగ అని తెలిపారు తెలంగాణ సంస్కృతిని గురించి విద్యార్థులకు అర్థమయ్యేది రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రివిలేషన్ పాఠశాలలో ఆషాఢమాసం బోనాల సంబరాలు




మంచిర్యాల టౌన్, జూలై 15, ప్రజాపాలన: రివిలేషన్ పాఠశాలలో ఆషాఢమాసం బోనాల సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయు లు అమ్మవారికి బోనాలను సమర్పించుకుని అంగరంగ వైభవంగా నృత్యాలతో వేడుక చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ బోనాల జాతర విశేషాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో నేతకానిల సత్తా చాటుతాం



**నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జనగం నరేష్**

మంచిర్యాల టౌన్, జూలై 15, ప్రజాపాలన: రాబోయే ఎన్నికల్లో నేతకానీల సత్తా చాటుతం అని నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జనగం నరేష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం ఏర్పడి గతకొన్ని సంవత్సరాలు గడుస్తున్న చెన్నూర్ నియోజకవర్గంలో నేతకాని జనాభా ఎక్కువగా వున్న ఇక్కడ మాత్రం ఎప్పుడు మాల మాదిగలు మాత్రమే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారని అన్నారు. నేతకాని జనాభా ఎక్కువ కానీ ఎమ్మెల్యే లేకపోవడం చాలా బాధగా ఉంది ఈ సారి వచ్చే ఎన్నికలలో నేతకనిలు తమ సత్తా చాటాలని అన్నారు. నేతకానిలను ఏకం చేయడానికి త్వరలో గడప గడప కు పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ లోని ప్రతి ఎస్ సి నియోజకవర్గం లో నేతకాని అభ్యర్థిని ఎమ్మెల్యే గా అన్ని రాజకీయ పార్టీలు నేతకాని సమాజాన్ని గుర్తించి టికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నమస్తే ఉప్పల్ మీకోసం మీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర



వేడిపల్లి, జూలై 15 (ప్రజాపాలన ప్రతినిధి):పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 11వ రోజు ఉప్పల్ డివిజన్ పరిధిలోని హనుమన్ దేవాలయం కుమ్మరి బస్తీ , చాకలి బస్తి, మాల బస్తి, భరత్ నగర్, న్యూ భారత్ నగర్, శ్రీ రామా కాలనీ, ఉప్పల్ ముదిరాజ్ భవనం ప్రాంతలలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ ఇంటి ఇంటికి తిరుగుతూ సమస్యలు మరియు వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈరోజు పాదయాత్రలో ముఖ్యంగా ఉప్పల్ చాకలి బస్తి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఇనుప స్తంభాలు తొలగించాలని అవసరమైన చోట కొత్త స్తంభాలు వేయాలని బంచ్ కేబుల్, కుమ్మరి సంఘానికి బోర్వెల్ , మెట్లు మరమ్మతు చేయించాలని, చాకలి బస్తీలో ట్రాన్స్ఫారానికి ఫెన్సింగ్ వేయించాలని, భరత్ నగర్ లో బోర్వెల్ రిపేర్ చేయించాలని, మాన్ హోల్డ్ ఏర్పాటు చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు , త్రాగునీరు, బోర్వెల్ రిపేర్ చేయాలని, చాకలి బస్తీలో వేలాడుతున్న వైర్లను తొలగించి బంచ్ కేబుల్ ఏర్పాటు చేయాలని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను తొలగించి, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని వీధిదీపాలు వేయాలని, , లోతంటూ ప్రాంతాలలో రోడ్లపై నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునిక పరిచి అవసరమైనటువంటి రోడ్లు వేయాలని, ప్యాచ్ వర్క్ చేయాలని, త్రాగునీరు సమస్య, ఎత్తయిన ప్రదేశాలలో త్రాగునీటి లోప్రెజర్ సమస్య, కలుషితం నీటి సమస్య పరిష్కరించాలని, వీధి దీపాల ఏర్పాటు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను రోడ్డు పక్కకు జరిపి చుట్టూ ప్రహరీ ఫెన్సింగ్ నిర్మించాలని, మురికి కాలువ నుండి తీసిన వ్యర్థాలను తొలగించాలని, పారిశుద్ధ నిర్వహణ చేయాలని, మాన్యువల్స్ ఏర్పాటు చేయాలని డ్రైనేజీ , అవసరమైన చోట్ల మ్యాన్ హోల్ ల ఏర్పాటు, సీసీ రోడ్లు వేయాలని, వీధి దీపాల ఏర్పాటు, త్రాగునీరు పైపులైను వేయాలని, బోర్ వెల్ హ్యాండ్ పంపు రిపేర్ చేయించాలని, ఓవర్ ఫ్లో సమస్యను పరిష్కరించాలని,సీసీ రోడ్డు వెయ్యాలని, ఆసరా పెన్షన్స్ శ్రీరామ కాలనీలో మహిళా భవనం ఏర్పాటు చేయాలని, విద్యుత్ ఫోన్ లో ఏర్పాటు చేయాలని సిసి రోడ్లు డ్రైనేజీ శుభ్ర పరిచాలని , ఉప్పల్ మెయిన్ రోడ్డు ఉప్పల్ ముదిరాజ్ సంఘం ప్రజలకు అంతస్తు నిర్మించాలని, మౌలిక వసతులు కల్పించాలని, స్థానిక కాలనీలవాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. అందుకు ఎమ్మెల్యే ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పాదయాత్రలో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, టీం బిఎస్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతి సుమంత్ రెడ్డి మరియు వారి టీం సభ్యులు ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్క సుధాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతి రెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, బేతాళ బాలరాజు, శైలేష్ రెడ్డి, స్థానిక నాయకులు డివిజన్ అధ్యక్షులు, కాసం మైపాల్ రెడ్డి, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, పల్లె నర్సింగరావు, డాక్టర్ బి. వి. చారీ, వేముల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 16, జులై 2023

# అమెరికా తీర్పు చెప్పిన సత్యం

హార్వర్డ్, యూఎన్‌సీ కేసులలో అమెరికా సుప్రీంకోర్టు తీర్పు నుంచి భారత్ నేర్చుకోవాల్సిన పాఠం ఒకటి ఉన్నది. న్యాయమూర్తులను ఎంపిక చేసే అధికారాలను ప్రస్తుత కొలీజియం వ్యవస్థ నుంచి మళ్లీ కార్యనిర్వాహక వర్గానికి అప్పగించడం తిరోగమన చర్య అవుతుంది. అలా అని ఆ ఎంపిక బాధ్యతలను పూర్తిగా కొలీజియంకే వదిలివేయడమూ ఆమోదనీయం కాదు.ర్వర్డ్ కళాశాల (1636లో స్థాపితం) హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి హృదయం వంటిది. గత నాలుగు శతాబ్దాలలో అనేక కొత్త కళాశాలలు ఆ విశ్వ విద్యాలయంలో అంతర్భాగంగా ప్రారంభమయ్యాయి. అయితే అన్నిటిలోనూ హార్వర్డ్ కళాశాలదే సమున్నత స్థానం. ఈ కళాశాల బోధించే వివిధ గ్రాడ్యుయేట్, పోస్ట్ -గ్రాడ్యుయేట్ కోర్సులలో చేరేందుకు 2022-23 విద్యా సంవత్సరంలో 60 వేలమంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. కేవలం 2000 మందికి మాత్రమే ప్రవేశం లభించింది. అమెరికా సుప్రీంకోర్టు ఇలా వ్యాఖ్యానించింది: 'హర్వర్డ్‌లో ప్రవేశం అంత సులభ విషయం కాదు. ప్రశస్త విద్యా ప్రతిభ, పలుకుబడి కలిగిన పెద్ద మనుషుల సిఫారసు లేఖలు లేదా గణనీయమైన ప్రతికూలతను అధిగమించడంపై ఆధారపడి ఉన్నది. హార్వర్డ్‌లో ప్రవేశం అనేది మీ జాతిపై కూడా ఆధారపడి ఉన్నది'.హార్వర్డ్ ప్రవేశాలలో పోటీ గతంలో శ్వేతజాతి అమెరికన్లు, నల్ల జాతి అమెరికన్ల (ఆఫ్రికన్ అమెరికన్లు) మధ్య ఉండేది. నేను హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరినప్పుడు 750 మందిగల ఒక తరగతిలో ఒకరో ఇద్దరో నల్ల జాతి అమెరికన్లు, చేతి వేళ్ల మీద లెక్కించదగిన ఆసియన్లు (వీరిలో నలుగురు భారత సంతతివారు), ఇద్దరు ఆఫ్రికన్లు ఉండేవారు. అయితే ఆ తరువాత కాలంలో అమెరికా నాటకీయంగా మారిపోయింది. ఇప్పుడు హర్వర్డ్‌లో ప్రవేశాలకు శ్వేత జాతీయులు, ఆఫ్రికన్ అమెరికన్లు, ఆసియన్లు, హిస్పానికన్లు, ఆఫ్రికన్లు, పశ్చిమాసియా విద్యార్థులు పోటీ పడుతున్నారు. ఈ ప్రవేశాలకు సంబంధించిన తాజా న్యాయపోరాటాన్ని ప్రారంభించిన సంస్థ 'స్టూడెంట్స్ ఫర్ ఫెయిర్ అడ్మిషన్' హార్వర్డ్ ప్రెసిడెంట్, ఫెలోలకు వ్యతిరేకంగా వారు కోర్టుకు వెళ్లారు. మరో పాత విశ్వవిద్యాలయం 'యూనివర్శిటీ ఆఫ్ నార్త్ కరోలినా' (యూఎన్‌సీ)పై కూడా మరో కేసు నడిచింది. గత విద్యా సంవత్సరంలో యూఎన్‌సీకి 43,500 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 4200 మందికి అడ్మిషన్ లభించింది. జాతి (ఒక ప్రతికూల అంశం)ని ఎంపికకు ఒక యుక్త ప్రమాణంగా పరిగణించవచ్చునా అనేది హార్వర్డ్, యూఎన్‌సీలపై కేసుల లోని ప్రధాన సమస్య. జూలై 4, 1776న 13 బ్రిటిష్ వలసలు తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న నాటినుంచి అమెరికాను ఈ సమస్య వేధిస్తూనే ఉన్నది. ఇదే అంశం, అబ్రహం లింకన్ అధ్యక్షత కాలంలో అంతర్యుద్ధానికి (1861-65 ) దారి తీసింది. సమానత్వ హక్కుకు రాజ్యాంగబద్ధమైన హామీ, జాతిపరమైన అసమానతల మధ్య వైరుద్ధ్యం విషయమై అమెరికా సర్వోన్నత న్యాయస్థానం 1896 నుంచి తీర్పులు వెలువరిస్తూనే ఉంది. ఆ తీర్పులకు అమెరికా రాజ్యాంగానికి జరిగిన 14వ సవరణ ఆధారంగా ఉన్నది. భారత రాజ్యాంగంలోని అధికరణ 14 (చట్టం ముందు అందరూ సమానులే), అధికరణ 21 (వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కు)కి కూడా ఆ సవరణ స్ఫూర్తిగా ఉన్నది.14వ సవరణ చరిత్ర జాతి సంబంధాల చరిత్ర, పరిణామాన్ని ప్రతి బింబిస్తుంది. 'శ్వేత జాతివారు, నల్ల జాతివారు ప్రత్యేకమైనవారని, అయితే సమానులు' అనే సిద్ధాంతాన్ని అమెరికా సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. 1954లో బ్రౌన్ వెర్సస్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కేసులో ఆ తీర్పును తలకిందులు చేసి 'ప్రత్యేకమైనవారు సమానులు కాలేరు' అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఆ తరువాత యూనివర్శిటీ ఆఫ్ కేలిఫోర్నియా వెర్సస్ బక్కె (1978), గ్రట్టర్ వెర్సస్ బొల్లింగర్ (2003) కేసులలో వెలువరించిన తీర్పులు 'విద్యార్థులలో వైవిధ్యం ఒక నిర్బంధ ప్రభుత్వ ప్రయోజనమని, దాని ప్రకారం విశ్వవిద్యాలయ ప్రవేశాలలో జాతి అంశాన్ని ఉపయోగించుకోవడం సమర్థనీయమే' అని పేర్కొన్నాయి. రెండు దశాబ్దాల అనంతరం సుప్రీంకోర్టు ఆ తీర్పును త్రోసిపుచ్చడం జరిగింది. చట్టాన్ని పునర్లిఖించింది. ఇది అధిక సంఖ్యాకులైన శ్వేతజాతి అమెరికన్ల ప్రేరణతో కాకుండా ఆసియన్-అమెరికన్లు, ఇతర మైనారిటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక విద్యార్థి సంస్థ ప్రేరణతో జరగడమే ఒక విరోధా భాస.హార్వర్డ్, యూఎన్‌సీ కేసులలో 6:3 మెజారిటీ తీర్పులు వెలువడ్డాయి. ఆరుగురు 'మితవాద' న్యాయమూర్తుల తీర్పుతో ముగ్గురు 'ఉదారవాద' న్యాయమూర్తులు విభేదించారు. 'మితవాద' న్యాయమూర్తులు: చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్‌బీ జస్టిస్‌లు థామస్, అలిటో, గోరుశ్చ్, కావనాఫ్, బార్రెట్‌లను రిపబ్లికన్ అధ్యక్షులు నియమించారు. ముగ్గురు 'ఉదారవాద' న్యాయమూర్తులు సోటోమేయర్, కగాన్, జాక్సన్‌లను డెమొక్రాటిక్ అధ్యక్షులు నియమించారు. ఇదే 6:3 మెజారిటీ కూడా ప్లాన్డ్ పేరంట్ హుడ్ వెర్సస్ కాసే కేసులో అమెరికా సుప్రీంకోర్టు 1973లో రో వెర్సస్ వేడ్ కేసులో వెలువరించిన తీర్పును త్రోసిపుచ్చింది. 60 శాతం మంది అమెరికన్లు కాసే కేసులో తీర్పును తిరస్కరిస్తున్నట్టు వివిధ సర్వేలలో వెల్లడయింది.న్యాయమూర్తులను ఎంపిక చేసే అధికారాలను రాజకీయ కార్యనిర్వాహక వర్గానికి అప్పగిస్తే వాటిల్లే ప్రమాదమేమిటో హార్వర్డ్, యూఎన్‌సీ కేసులలో అమెరికా సుప్రీంకోర్టు తీర్పులు తేటతెల్లం చేశాయి. సెనేట్‌ను నియంత్రిస్తున్న పార్టీకి చెందిన అధ్యక్షుడు, తన పార్టీ భావజాలంతో ఏకీభవిస్తున్న ఏ న్యాయనిపుణుడినైనా న్యాయమూర్తిగా నియమించుగలుగుతాడు. రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలు, రాజ్యాంగ చరిత్ర, రాజ్యాంగ నైతికత, తీర్పుల రీతిరివాజులు, ప్రజాభిప్రాయ పరిణామం, వర్తమాన విలువలు, అత్యధిక ప్రజల ఆకాంక్షలు అన్నిటినీ అమెరికా సుప్రీంకోర్టు బేఖాతర్ చేసింది.అమెరికా తీర్పుల నుంచి భారత్ నేర్చుకోవాల్సిన పాఠం ఒకటి ఉన్నది. భారత్ వంటి బహుళ మతాల, వైవిధ్య సామాజిక ఆచారాలు, సాంస్కృతిక సంప్రదాయాల సమాజంలో సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులను ఎంపిక చేసే అధికారాలను ప్రస్తుత కొలీజియం వ్యవస్థ నుంచి మళ్లీ కార్యనిర్వాహక వర్గానికి అప్పగించడం చాలా ప్రమాదకరమైన, తిరోగమన చర్య అవుతుంది. అలా అని న్యాయమూర్తులను ఎంపిక చేసే బాధ్యతలను పూర్తిగా కొలీజియంకే వదిలివేయడం కూడా ఎంత మాత్రం అంగీకార యోగ్యం కాదు. ఎందుకంటే కొలీజియంలో సభ్యులుగా ఉండే ఐదుగురు న్యాయమూర్తులు తమ తమ ప్రాధాన్యతలు, పూర్వాభిమానాల మేరకే నిర్ణయాలు తీసుకుంటారు. ఉన్నత న్యాయవ్యవస్థలో అనర్హులైన న్యాయమూర్తులను నియమించడం చాలా అరుదు కావచ్చుగానీ అర్హులు అయిన వారిని ఉపేక్షించిన సందర్భాలు చాలా ఉన్నాయి. కొలీజియం సిఫారసులను ప్రభుత్వం తిరస్కరిస్తోంది లేదా ఆమోదించడంలో మితిమీరిన జాప్యం చేస్తోంది. న్యాయవ్యవస్థలో సామాజిక వైవిధ్యం, సమ ప్రాతినిధ్యానికి తీరని నష్టం వాటిల్లుతోంది. సమానత్వం యుక్తమైన ప్రమాణం, ప్రతికూలత ఒక కఠోర యథార్థం, వైవిధ్యం ఒక తప్పనిసరి అవసరం. ఈ మూడు పరిస్థితుల మధ్య సమతుల్యత సాధించేందుకు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు సంపూర్ణంగా నిబద్ధమయిన న్యాయమూర్తులు ఉండాలి. వారిని ఎంపిక చేసేందుకు మనకు ఒక ప్రత్యేక యంత్రాంగం ఉండి తీరాలి.

# తొమ్మిదేళ్ల పాలనలో దళిత బహుజనులు అధోగతి పాలయ్యారు

డా. ముచ్చుకోట సురేష్ బాబు, అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక

చాయ్‌వాలాని గెలిపించిన భారత దేశ ప్రజలు బలహీన వర్గాల ప్రతినిధిగా మోదీ ప్రజలను ఆకట్టుకుంటాడని ఆశించారు. యువతరంలో ఆశని రేకెత్తించే అనర్గళమైన ఉపన్యాసాలు, వాగ్దానాలు నీటి మూటలు ఆకట్టుకున్న మోదీ ప్రజల ఓట్లను కొల్లగొట్టారు కానీ ఆచరణలో ఆయా వర్గాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అర క్షణమైనా ఆలోచించిన దాఖలాలు లేవు. పర్యవసానంగా దేశం అల్లకల్లోలంగా మారింది. తొమ్మిదేళ్ల పూర్తి చేసుకున్న మోదీ పాలనలో ప్రజలాశించిన దేమిటి? వారికి లభించిన దేమిటో తరచి చూసుకోవాలి. ముఖ్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి కానీ, వారి సంక్షేమం, విద్యపై దృష్టి కానీ మోదీ ప్రభుత్వం ఎజెండా లో కనిపించడం లేదు. పైగా భారతదేశంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఉనికినే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలిస్తే ఈ దేశ జనాభాలో దాదాపు ఎనభై ఐదు శాతం. రాజ్యాంగబద్ధంగా ఈ వర్గాలకు కల్పించిన హక్కులు, రాయితీలను నిర్లక్ష్యం చేసిన ఏ పాలకులూ సుదీర్ఘకాలం కొనసాగలేకపోయారు. గత తొమ్మిదేళ్లుగా ఈ వర్గాల ప్రజలకేం జరిగిందనే విషయం దేశమే కాదు ప్రపంచం యావత్తు దృష్టి సారించింది. కానీ ఈ వర్గాలకు ఈ తొమ్మిదేళ్ల జరిగిన నష్టం గతంలో ఎప్పుడూ జరగలేదన్నది స్పష్టం.గత డెబ్బై సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 'ఎకనామిక్' రివ్యూలో ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతుల స్థితి గతులు, వారికి అందిస్తున్న పథకాలు అంతేకాకుండా, ఆ వర్గాలు సాధించిన ప్రగతి చోటుచేసుకుంటుంది. అయితే మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఎకనామిక్ రివ్యూ నుంచి ఈ సామాజిక వర్గాలకు సంబంధించిన అంశాలను తొలగించింది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఉనికిని కూడా ప్రభుత్వం గుర్తించేందుకు సిద్ధంగా లేదని దీనర్థం. అయితే ఈ వర్గాల పట్ల వివక్ష ఆచరణలో కూడా కనిపిస్తున్నది. కేంద్ర బడ్జెట్‌లలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కోసం నిధుల కేటాయింపులు గణనీయంగా తగ్గాయి. ఈ కేటాయింపుల్లో అంకెల్లోనే కోట్ల రూపాయలు ఉంటాయి. ఆచరణలో అవి ఏ మాత్రం ప్రయోజనాన్ని చేకూర్చలేవు. అందుకుగాను ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయడానికి చట్టబద్ధత కావాలని డిమాండ్ దేశవ్యాప్తంగా వినిపిస్తున్నది. వీటినేమాత్రం పట్టించుకోని ప్రభుత్వం 'నీతి ఆయోగ్' రూపంలో ఊహించని దాడికి పాల్పడుతోంది. గతంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగాన్ని, అమలు చేసే పథకాలు 'ప్రణాళికా సంఘం' పర్యవేక్షించేది. అయితే, కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల పట్ల చూపుతున్న వివక్షను గమనించిన నీతి ఆయోగ్.. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలును పర్యవేక్షించే బాధ్యతను తాము తీసుకోవడం లేదని ప్రకటించింది. దీనితో ఎస్సీ, ఎస్టీల ఆర్థికాభివృద్ధి పట్ల మోదీ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ఒకవైపు దళితులను, ఆదివాసీలను వివక్షకు, నిర్లక్ష్యానికి గురిచేస్తూ, మరోవైపు తెగల మధ్య తగువులు పెట్టి రావణకాష్టం చేస్తున్నారు. ఈ తొమ్మిదేళ్ళలో ఒక్కటంటే, ఒక్కటి కూడా పనికి వచ్చే పథకం లేదు. కనీసం ఈ తొమ్మిదేళ్ల పూర్తయిన సందర్భంగా నైనా గత పాలనను సమీక్షించుకుని, దళితులు, ఆదివాసీల పట్ల తమ వివక్షాపూరిత మైన వైఖరిని పునఃసమీక్షించుకోకపోతే మోదీ ప్రభుత్వానికి తిప్పలు తప్పవు. ప్రజలంతా వారి కుల లెక్కలు తీయాలని కోరుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది. రూపాయి ఖర్చు లేకుండా కుల గణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బీసీ జనాభా లెక్కలు బయటకొస్తేనే దోపిడీ చేసేవారికి అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. 'అందరూ సమిష్టిగా కేంద్రం మెడలు వంచాలి. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి. బీసీల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబీసీల్లో 983 కులాలకు ఐదేండ్లుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు.ప్రధాని మోదీ నేతృత్వంలో చేతగాని పాలన సాగుతుంది, వ్యవస్థలన్నీ పతనమై పోయాయి, నిరుద్యోగం 8.4 శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాళా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే, కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఏఎల్ ప్రైవేటు పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయట పడాలి. బీసీల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 54% బీసీలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే బీజేపీ గద్దె దిగి పోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతో పాటు బీసీలకు వచ్చే వాటా కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ" అని,రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) %డ% 16(4) లో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబీసీ వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్ కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే, కేంద్రంలో బీజేపీ ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబీసీ ల జనాభా 54% , అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10 శాతం రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం 10% కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసి ల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేవు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం బీసీలకు 54%రిజర్వేషన్ల కోసం పోరాడాలి . సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి, వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడు మనకు మార్గదర్శి, ఇదే అంశంపై దేశవ్యాప్త చర్చ జరగాలి. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు ప్రకారం బీసీలకు 54% రిజర్వేషన్లు అమలు చేయాలి లేదా సమగ్రమైన,శాస్త్రీయమైన కులగణన ద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. 1931 జనాభా లెక్కల ప్రకారం ఓబీసీ ల జనాభా 54% గా మండల్ కమిషన్ పేర్కొంది, ఇప్పుడు ఆ శాతం మరింత పెరిగింది, ఎందుకంటే 1931 తర్వాత దేశవ్యాప్తంగా చాలా కులాలు ఓబీసీ జాబితాలో చేర్చారు. దళిత క్రిస్టియన్లు ఇప్పుడు అప్పటికంటే ఎక్కువయ్యారు, వారు కూడా ఓబీసీ కోటాలో వస్తారు, ఇప్పుడు లెక్కలు తీస్తే ఓబీసీ జనాభా 60 శాతం దాటొచ్చు, దానికనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు మనము అవకాశం ఇవ్వొద్దు, మన భవిష్యత్తు తరాలు మనల్ని నిందించకూడదు, ఓబీసీ ల దీర్ఘకాలిక ప్రయోజనాలు సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్ధాకలితో అలమటిస్తుంటే అదానీకి రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసార మాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడంతో పాటు దేశంలోని బీసీలకు న్యాయం జరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి. కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 2018 ఎన్నికల సమయంలో బీసీ కుల గణన చేపడుతామని, రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ అమలు చేయలేదు. విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో బీసీలకు న్యాయం జరగడం లేదు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో, కుల గణన (షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు మినహా) సామాజిక-ఆర్థిక కుల గణన నిర్వహించడం లేదని కేంద్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. సంప్రదాయబద్ధంగా అసాధ్యమైనది, పరిపాలన పరంగా కష్టం మరియు గజిబిజిగా ఉంది. 2021 జనాభా గణన సమయంలో గ్రామీణ భారతదేశంలోని వెనుకబడిన తరగతి పౌరుల డేటాను సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై అఫిడవిట్ ప్రతిస్పందనగా ఉంది. కుల గణనను నిర్వహించడం "విధాన నిర్ణయం" కాబట్టి న్యాయవ్యవస్థ ప్రభుత్వ విధానంలో జోక్యం చేసుకోదు కాబట్టి కుల గణన చేయమని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని అది వాదిస్తుంది. చివరగా, కుల గణనను ప్రయత్నించడం ఆచరణాత్మకంగా లేదా పరిపాలనాపరంగా ఎందుకు సాధ్యం కాదనే దానిపై ఇది వివరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లపై చులకన భావం, తప్పించుకొనే విధానం అవలంబిస్తే వచ్చే ఎన్నికల్లో ఓటు వేయబోమని ఓబీసీలు సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలి. అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తున్న కేంద్రం చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటీకరణ చేయాలనుకోవడం సిగ్గుచేటు. మొత్తం ప్రైవేటీకరణ చేయడం ద్వారా రిజర్వేషన్లు కూడా పూర్తిగా ఎత్తివేయాలన్న ఆలోచనతో బీజేపీ సర్కారు ఉన్నది. వెంటనే కుల గణన చేపట్టి, పార్లమెంట్‌లో బిల్లు పెట్టి బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసి బీసీ సబ్‌ప్లాన్ కూడా అమలు చేయాలి.

# వరదలు చెప్పే పాఠం !

మన దేశంలో ఇప్పుడు ఓ విచిత్రమైన వాతావరణం నెలకొని ఉంది. దక్షిణాది, కొన్ని ఇతర రాష్ట్రాలూ వర్షాభావంతో సతమతమవుతుంటే- ఉత్తరాది రాష్ట్రాలు కొన్ని రికార్డు స్థాయి వర్షాలూ వరదలతో విలవిల్లాడుతున్నాయి. వారం రోజుల వ్యవధిలో లక్షల కోట్ల ఆస్తి నష్టంతో గజగజ వణుకుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్ భారీ వర్షాలతో అతలాకుతలమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయింది. 120 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. జమ్మూ కాశ్మీర్లో నిర్మాణంలో వున్న ఒక టన్నెల్ కూలిపోయి, పదుల సంఖ్యలో కార్మికులు అందులో చిక్కుకుని చనిపోయారు. కొండ చరియలు విరిగిపడి, కొన్నిచోట్ల వంతెనలు కొట్టుకుపోయి, వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. దాదాపు వెయ్యి రైళ్లు రద్దయి, ప్రయాణాలు ఆగిపోయాయి. 45 ఏళ్ల తరువాత యమునా నదిలో తీవ్రస్థాయిలో వరద పోటెత్తింది. ఢిల్లీలోని అనేక జనావాసాలను ముంచెత్తింది. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం సైతం వరద తాకిడికి గురైంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయి, వీధుల్లోకి, ఆవాసాల్లోకి వరద నీరు చొచ్చుకు వచ్చి, రవాణా సదుపాయాలు స్తంభించిపోయి, నిత్యావసర సరుకులు అందకుండా పోయి...వరద ప్రాంతాల్లోని ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం.2013 ఉత్తరాఖండ్ ఆకస్మిక వరదలు తరువాత ప్రతి ఏటా ఏదొక చోట ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను చూస్తూనే ఉన్నాం. చెన్నరు, బెంగళూరు, ముంబయి వంటి మహా నగరాలు వరదల్లో చిక్కుకుపోవడం, కార్లు, బస్సులు వంటి వాహనాలు కాగితపు పడవల్లా కొట్టుకుపోవడం చూశాం. ఇలా వరస వైపరీత్యాలు జరుగుతున్నప్పుడు అప్పటికప్పుడు హడావిడి చేయడంగా కాక, శాశ్వత పరిష్కారాలను కనుక్కోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితులకు మూలమేమిటో శాస్త్రీయంగా పరిశీలించటంబీ ఆధునిక విజ్ఞానాన్ని, సాధారణ వివేకాన్ని ఉపయోగించటం చాలా అవసరం. కానీ, వర్షాల కోసం యజ్ఞాలు చేసి, వరదలకు దేవతల శాపాలే కారణమని ప్రవచించే పార్టీల, నాయకుల ఏలుబడిలో ఉన్నాం మనం. నదుల వ్యవస్థకు సంబంధించి ఒక సమగ్రమైన ప్రణాళిక కానీ, కట్టుదిట్టమైన కార్యాచరణ కానీ కేంద్ర ప్రభుత్వం వద్ద లేదు. సరళీకరణ విధానాలు ప్రారంభమయ్యాక దేశంలో ప్రకృతి వనరులు కార్పొరేట్ల వ్యాపార చెరలోకి వెళ్లిపోయాయి. అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా, విధ్వంసకరంగా చేపడుతున్న చర్యలు వాతావరణ సమతుల్యాన్ని విపరీతంగా దెబ్బతీస్తున్నాయని శాస్త్రజ్ఞులు ఎప్పటినుంచో చెబుతున్నారు. నివారణా మార్గాలను, పరిష్కార సూత్రాలను అనేక నివేదికల్లో వల్లె వేస్తూనే ఉన్నారు. కానీ, పాలకులు పట్టించుకున్నది ఎక్కడీ రియల్ ఎస్టేటు వ్యాపారం విస్తరించి, పట్టణాలు, నగరాల్లోని నీటి ప్రవాహ మార్గాలు పెద్దఎత్తున ఆక్రమణకు గురయ్యాయి. వాగులూ వంకలను, చెరువులను స్వార్థంతో కప్పేసి, నివాస నిలయాలుగా మార్చేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లోనూ చెట్ల నరికివేత విపరీతంగా సాగి, నివాసాలు వెలుస్తున్నాయి. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు విడుదల చేస్తున్న కర్బన ఉద్గారాల కాలుష్యం పర్యావరణానికి తీరని హాని కలిగిస్తూనే ఉంది. వీటన్నిటి పర్యవసానంగా హిమాలయాల్లో బగిని వంటి మంచు ప్రాంతాలు కరగటం, ప్రకృతి అదుపు తప్పి అతివృష్టిగానో, అనావృష్టిగానో విరుచుకుపడడం మామూలై పోయింది ! ఈ విపత్కర పరిస్థితి నుంచి ప్రజలు బయటపడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి. ఢిల్లీ నగరంలోనే పీఠం వేసిన కేంద్ర పాలక వ్యవస్థ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ స్వయంగా కోరినప్పటికీ సహాయక చర్యల్లోకి దిగలేదు. విపత్తు సమయాల్లోనూ వికృత రాజకీయాలకు పాల్పడ్డం ప్రజాస్వామిక చర్య అనిపించుకోదు. దేశ ప్రధాని, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం యావత్తూ కదలి, వరద బాధితులకు భరోసా ఇవ్వాలి. తిండి, నీరు, నివాస యోగ్యత కల్పించి, అన్ని విధాలా ఆదుకోవాలి. తరువాత శాశ్వత ప్రాతిపదికన అవసరమైన చోట చిన్న చిన్న రిజర్వాయర్లు నిర్మించటం, కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడల ఏర్పాటు, ప్రవాహ మార్గాల్లో ఆక్రమణలను అరికట్టటం వంటి చర్యలు తీసుకోవాలి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని, వ్యవస్థలను బలోపేతం చేయాలి. వాటి సమన్వయంతో, శాస్త్రీయమైన ఆచరణతో మాత్రమే వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి మనల్ని మనం రక్షించుకోగలం.

## స్వదేశానికి రండి.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం సంపదను పెంచి నిరుపేదలకు పంచుతుందని చెప్పారు. జీఎస్డీపీలో జాతీయ సగటు కంటే తెలంగాణ ఎక్కువ నమోదు చేసిందన్నారు. భారత సంస్కృతిని, తెలంగాణ సంప్రదాయాలను ఆస్ట్రేలియా దేశానికి విస్తరించడంపై సంతోషం వ్యక్తం చేశారు. బిస్బేన్‌లో ఉన్న తెలుగు ప్రజలు, భారతీయులకు అభినందనలు తెలిపారు. ఆ దేశ చట్టాలను గౌరవిస్తూ ఉన్నతంగా జీవించాలని, సామాజిక సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆస్ట్రేలియా రాజకీయాల్లో భారతీయులు రాణిస్తుండడం గర్వకారణమన్నారు.తెలంగాణ ఏర్పాటు కోసం సుదీర్ఘకాలం పోరాటం చేశామని, 60 ఏళ్ల పోరాటం తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సాకారమయ్యిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలోనే అన్ని రంగాల్లో వేగంగా ముందుకెళ్తున్నదని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని స్పష్టం చేశారు. దాదాపు అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని చెప్పారు. గ్రామీణ, పట్టణాలను రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా అభివృద్ధి చేస్తోందన్నారు. బోనాల ఉత్సవాల్లో తెలంగాణ జాగృతి ఆస్ట్రేలియా విభాగం అధ్యక్షుడు శ్రీకర్ రెడ్డి అందెం, బీఆర్ఎస్ ఆస్ట్రేలియా విభాగం అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి, బీటీఏ ప్రెసిడెంట్ కిశోర్, నాయకులు విజయ్ కోరబోయిన, స్వప్న దోమ, విరించి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన మత్స్య ఉత్పత్తులు వ్యాపారానికి వాహనాలు పంపిణీ

గోకవరం జూలై 15 ప్రజ పాలన: మత్స్య శాఖ ద్వారా మంజూరు చేయబడిన 20 లక్షల రూపాయల విలువైన వాహనాన్ని శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. గోకవరం మండలంలో రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన కళ్ళా సాయి దుర్గాప్రసాద్ అనే లబ్ధిదారికి ఈ వాహనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సబ్సిడీ ద్వారా ఈ వాహనాన్ని అందజేసినట్టు తెలిపారు. మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక బలోపేతానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు సబ్సిడీ మీద వాహనాలు అందజేస్తున్నారు అన్నారు. వాహనాలతోపాటు బ్రతికిన చేపలు, చేప విత్తనాల రవాణాకు పది ట్యాంకులు, పది ఆక్సిజన్ సిలిండర్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ కె. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ నియోజకవర్గంలో పండుగలా.. జగనన్న సురక్ష క్యాంపులు ..



ప్రజాపాలన ప్రతినిధి: చౌటపల్లి – కంచల గ్రామాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు..జగనన్న సురక్ష క్యాంపు విశిష్టత.. ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తున్న డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు..ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలు.. కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ..జగనన్న సురక్ష క్యాంపు మంచి నిర్ణయం.. సీఎం జగన్ పాలన బాగుందంటూ హర్షం వ్యక్తం చేస్తున్న సర్టిఫికెట్లు అందుకున్న లబ్ధిదారులు ..ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు చేరాయన్న డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు..గత తెలుగుదేశం హయాంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఈ విధంగా ప్రజల మధ్యకు వచ్చి మంచి చేసిన దాఖలాలు ఉన్నాయా.. అనేది ప్రజలు ఆలోచించాలన్న డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ..ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ..

## “ముస్లిం మహిళలు ప్రతి రంగంలోనూ రాణించాలి”: “సయ్యద్ మెహతాజ్ బేగం”



రైల్వే కోడూరు : ప్రజాపాలన ప్రతినిధి: సయ్యద్ మెహ తాజ్ బేగం మాట్లాడుతూ ముస్లిం మహిళలు ప్రతి రంగం లోనూ రాణించాలని ఆమె సూచించారు. ఇవాళ ముస్లిం సమాజం ఆర్థికంగా, సామాజికంగా, రాజ కీయంగా, చదువపరంగా, వెనుకబడి ఉందని అటువంటి సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత ముస్లిం మహిళలు చేపట్టాలని, ఒక భార్యగా ఒక తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అలాగే మన పిల్లల భవిష్యత్తు కోసం ముస్లిం సమాజం యొక్క అభ్యున్నతి కోసం ముస్లిం మహిళలు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ముస్లిం మహిళలు ఎవ్వరికి తీసిపోరని, ముస్లిం మహిళల తమ నైపుణ్యాల మీద దృష్టి పెట్టాలని, చదువులో, రాజకీయంలో, క్రీడారంగంలో వివిధ రంగాలలో ముందుకు దూసుకుపోవాలని ఆమె పేర్కొన్నారు. ఇస్లాం లో పురుషులకు, స్త్రీలకు సమాన హక్కులు కల్పించినప్పటికీ. అది పుస్తకాలలో చదువుకోవడానికి తప్ప నిజ జీవితంలో అమలు కావడం లేదని ఆమె తెలిపారు. ముస్లిం సమాజంలోనీ పురుషులు ఒకరిని ఒకరు విమర్శించుకోవడం తప్ప దేనికి పనికిరారని మన హక్కుల కోసం మనమే పోరాడాలని మన బిడ్డల భవిష్యత్తు కోసం ముస్లిం మహిళలు కదం తొక్కాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఘనంగా నేరెళ్ల కోటేశ్వరరావు జన్మదినోత్సవ వేడుకలు...

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ప్రముఖ సామాజిక వేత్త, మాస్టర్ కీ ఛానల్ డిప్యూటీ ఛైర్మన్ నేరెళ్ల కోటేశ్వరరావు 81వ జన్మదినోత్సవ వేడుకలు స్నేహ సంస్థల కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్నేహ సంస్థల ఛైర్మన్, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు,నేరెళ్ల కోటేశ్వరరావును శాలువాతో సత్కరించి ఆయనతో కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా నేరెళ్ల కోటేశ్వరరావు స్నేహ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి విజయాన్ని సాధించాలని, రానున్న రోజుల్లో మన జెండా ఆంధ్రప్రదేశ్ లో తప్పక ఎగురవేస్తామని, అలాగే 2024 విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెడతామని పేర్కొన్నారు . అలాగే బహుజన రాజ్యాధికారం సాధించే వరకు











పార్స్ పోరాటం కొనసాగుతుందని తన లాంటి వారు పార్స్ కు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటామని తెలిపారు. స్నేహ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ స్నేహ సంస్థలు ప్రారంభించిన నాటినుండి వెన్నుదన్నుగా నేరెళ్ల కోటేశ్వరరావు నిలుస్తూనే ఉన్నారన్నారు. ఆర్గనైజేషన్కు , తనకు నేరెళ్ల కోటేశ్వరరావు ఎల్లప్పుడూ అండగా నిలబడతారని,ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నేరెళ్ల కోటేశ్వరరావు 82వ జన్మదిన వేడుకలు నూతన బిల్డింగ్ లో జరుపుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పుట్టినరోజు వేడుకలలో పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కోఆర్డినేషన్ ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ నేరెళ్ల కోటేశ్వరరావు కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో బహుజనులదే రాజ్యాధికారమని బహుజనులందరూ పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి కి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో స్నేహ మ్యాక్స్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ నేరెళ్ల కోటేశ్వరరావు రైట్ ది ఇన్ఫర్మేషన్ ఆక్ట్ ద్వారా పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. నేరెళ్ల సత్యనారాయణ, స్నేహ గ్రూప్ ఎక్స్ జి .ఎం. రాముడు , స్నేహ గ్రూప్ హెచ్ ఆర్ పద్మ శర్మ, స్నేహ క్లబ్ తెలంగాణ రీజియన్ ప్రెసిడెంట్ రాచమల్ల శ్యామ్ ప్రసాద్, ఆదర్శ ఫౌండేషన్ ఫౌండర్ లయన్ డాక్టర్ కుసుమ భోగరాజు మొదలగువారు నేరెళ్ల కోటేశ్వరరావు చేస్తున్న సామాజిక సేవను కొనియాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ గ్రూప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మధ్య తరగతి ప్రజలు స్థిర నిధిని ఏర్పాటు చేసుకోండి: ఎమ్మెల్యే ప్రతాప్



నూజివీడులోని మధ్య తరగతి ప్రజల భవిష్యత్తును కాంక్షించి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా ఎంఆర్ అప్పారావు కాలనీలో జగనన్న స్మార్ట్ టౌన్షిప్పు నెలకొల్పటం శుభ పరిణామమని స్థానిక శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఉద్ఘాటించారు. ప్రజల భవిష్యత్తును ఆలోచించి ప్రభుత్వ మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే అమ్మకాలు జరుపుతున్న ఈ ప్లాట్లను నియోజకవర్గ ప్రజలు కొనుగోలు చేసుకోవాలని కోరారు. శనివారం నూజివీడు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మీడియా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసి జగనన్న స్మార్ట్ టౌన్షిప్ ప్రత్యేకతలను ఎమ్మెల్యే వివరించారు. ఎం.ఆర్.అప్పారావు కాలనీ దగ్గరలో టౌన్షిప్పు ఏర్పాటు చేయటం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం త్వరలో జరుగుతుందన్నారు. త్వరలోనే ఔటర్రింగ్రోడ్డు నిర్మాణం వంటి అభివృద్ధి పనులతో ఈ ప్రాంతమంతా ప్రగతి వైపు పరుగులు తీస్తుందని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎక్కడా ఏర్పాటు చేయనంత విధంగా 40.78 ఎకరాల విస్తీర్ణంలో 393 ప్లాట్లతో అతి పెద్ద టౌన్షిప్ నిర్మాణం జరగటం నూజివీడు ప్రాంతానికి సరికొత్త యోగంగా భావిస్తున్నామన్నారు. ఏపీ సీఆర్డీఏ, డీటీసీపీ, ఏపీ రేరా విభాగాల అనుమతులతో ఏర్పాటువుతున్నఎంఐజీ లే అవుట్ మధ్య తరగతి ప్రజల భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం రాయితీతో ప్లాట్లు అందిస్తున్నందున ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు ఎవరూ ఏర్పాటు చేయలేనంతగా 60 అడుగుల అంతర్గత ప్రధాన రహదార్ల కనెక్టివిటీతో 40 అడుగుల అంతర్గత రహదార్లతో ఏపీ సీఆర్డీఏ నెలకొల్పటం పట్ల అధికారులను అభినందించారు. ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ షేక్ అలీం బాషా మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని సులభతర వాయిదా పద్ధతులలో బ్యాంకు రుణ సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. రూ.26 కోట్లతో జగనన్న స్మార్ట్ టౌన్షిప్లో మౌలిక సదపాయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నూజివీడు మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రశీద్, ఎమ్మార్వో ఎల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే ఆంధ్ర భవిష్యత్తు



గోకవరం జులై 15 ప్రజాపాలన: ఐదు కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తు బాగుండాలంటే టిడిపితోనే సాధ్యమని గోపాలపురం, వెంకటనగరం, గాదెల పాలెం, ఇటుకాయలపల్లి టిడిపి నాయకులు ప్రజలకు అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మిని మేనిఫెస్టో ను ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి ఆగిపోయిందని, అప్పుల తప్ప రాష్ట్రానికి ఏమి జగన్మోహన్ రెడ్డి మిగిల్చలేదని నాయకులు అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల రేట్లుతో ప్రజల జీవన విధానం భారంగా మారిందని టిడిపి నాయకులు అన్నారు. ఇసుక మాఫియా, మట్టి మాఫియా మద్యం మాఫియా రాష్ట్రంలో పెట్రేగిపోతుందని నాయకులు అన్నారు. రాష్ట్రంలో పెద్ద పెద్ద కొండలనే వైసిపి నాయకులు మింగేస్తున్నారని వైసిపి ధనదాహానికి సామాన్య ప్రజలు బలైపోతున్నారని నాయకులు అన్నారు.ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని టిడిపి నాయకులు అన్నారు. వైసీపీ పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారని ఎప్పుడు ఎలక్షన్లో వచ్చిన టిడిపిని నెగ్గించుకోవడానికి ప్రజలే సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గళ్ళ. రాము, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోన శివనాయుడు, తొట్టా వెంకటపతి, పోశెట్టి అరవాల రాజు, మాజీ ఎంపీటీసీ పొలుసు కనకరాజు, ఇజ్జిన ఏసురత్నం, కొవ్వాడ దిలీప్, పొడుగు రాంబాబు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

### జాబ్ మేళాకు విశేష స్పందనపెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగులు



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి. వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఫార్మా రంగంలో అవకాశాలు తక్కువగా ఉన్నాయన్న విషయాన్ని కొంతమంది నిరుద్యోగ యువత వెనిగండ్ల రాము గారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి ఆయన ఫార్మా కంపెనీలతో చర్చించి గుడివాడలో జాబ్ మేళా నిర్వహించాలని కోరారు. సెలబ్రిటీ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫార్మా విద్యార్థుల కోసం శనివారం జాబ్ మేళ నిర్వహించింది. ఫార్మా విద్యను అభ్యసించి సరైన అవకాశాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోయిన అనేక మంది ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్నారు. సెలబ్రిటీ లైఫ్ సైన్స్ ప్రతినిధులు జాబ్ మేళాకు హాజరైన వారి నుంచి తమకు కంపెనీకి కావలసిన వారిని ఎంపిక చేసుకున్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి అపాయింట్మెంట్ ఆర్డర్లను కంపెనీ ప్రతినిధులు అందజేశారు...

## అధికారపార్టీ నాయకుడిపైనే అక్రమంగా గంజాయి కేసు పెట్టాడంపై దళిత సంఘాల అవేదన



గుడివాడ : జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులను ఏ విధంగా హింసిస్తున్నారో ప్రతి దళితుడికి తెలిసిన విషయమే, కానీ పార్టీ కోసం ఎన్నో త్యాగలు చేసిన వ్యక్తిపైనే నేడు అధికారపార్టీకి చెందిన కొంత మంది నాయకులు మున్సిపల్ మాజీ ప్రతిపక్షనేత రవికాంత్‌పై ఆక్రమంగా గంజాయి కేసు పెట్టాడం దారుణమాని దళిత సంఘల నాయకులు కొడాలి రామరాజు, వాసే మురళీ, వేల్పుల నాగబాబు, కొదమల గంగాధర్, తంగిరాల మోహనదాసు, ఇంటూరి గజేంద్ర, జేమ్స్, మరియబాబులు అన్నారు. శనివారం స్థానిక కోతిబోమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి విన్నతి పత్రాని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కుటుంబ తగాదాల వ్యవహారంలో కేసు నమోదు చేయాల్సి ఉండగా, దళితుడైన రవికాంత్‌పై గంజాయి విక్రయ కేసు నమోదు చేయడం దారుణామాన్నారు. రవికాంత్ అక్రమ అరెస్టు వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. రవికాంతును అన్యాయంగా అరెస్టు చేశారంటూ ఈ సందర్భంగా తల్లిందడ్రులు భాగ్యమ్మ, యోహన్‌లు కన్నీరుతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, రవికాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బైక్‌పై సాహస యాత్ర చేస్తున్న జనసేన నాయకుడికి ఆర్‌కె సత్కారం




గుడివాడ : పవన్ రావాలి, పాలన మారాలి అనే ఆకాంక్షతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ బైక్‌పై సాహసయాత్ర చేస్తున్న జన నాయకుడు బాలాజీ శనివారం గుడివాడలోకి ప్రవేశించారు. అయనను జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్ కె) ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రవేశపెట్టిన జనసేన జనవాణి ద్వారా ప్రజల సమస్యలు తీసుకోవడం కోసం నాగార్జునసాగర్ డ్యాం నుండి రాష్ట్రవ్యాప్తంగా బాలాజీ బైక్ యాత్ర చేయడం అభినందనీయమన్నారు. యాత్రలో తెలుసుకున్న సమస్యలను పవన్‌కాల్యాణ్ బాలాజీ అందజేయడం గొప్ప విషయమన్నారు. వచ్చే ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్ సియం అవడం ఖాయమన్నారు. ఇలాంటి సాహస యాత్ర చేస్తున్న బాలాజీకి జనసేన పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప చరణ్, తేజ్, దివిలి సురేష్, గంట అంజి, తదితరులు, పాల్గొన్నారు

## స్ఫూర్తి జ్యోతి అంధుల ఆశ్రమంలో సంధ్యారాణి జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం జూలై తేది 15 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధుల పాఠశాలలో శనివారం నాడు తుక్కుగూడకు చెందిన ఎం. సంధ్యారాణి తమ జన్మదిన వేడుకలను అంధుల ఆశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. అంధులకు మిఠాయిలు,పళ్ళుపంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న 41మంది అంధ విద్యార్థులకు ఆలనా పాలన చూస్తున్న ఫౌండేషన్ ప్రెసిడెంట్ పరుచూరి జ్యోతి రాజు గత 14 సంవత్సరాలుగా అంధ విద్యార్థులకు సేవ చేస్తూ వారి బాగోగులు చూసుకుంటున్నారు. అదేవిధంగా బ్రెయిలీ లిపి పుస్తకాలు, కంప్యూటర్ శిక్షణ, వారికి కావలసిన నిత్యావసరాలు, తదితర వసతులు కల్పిస్తూ సేవ చేస్తున్నారు . జన్మదినం జరుపుకున్న సంధ్యారానికి అంధ విద్యార్థులు, ఫౌండేషన్ ప్రెసిడెంట్ జ్యోతి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ రావు, పసునూరి వెంకటేష్, చెరుకూరి మల్లేష్, చౌదరి పల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధమహా ధ్యాన పిరమిడ్ ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై తేది 15 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలంలోని నజ్దిక్ సింగారం గ్రామంలో బ్రహ్మర్షి పితామహులు శుభాష్ పత్రీజి మార్గదర్శకత్వంలో నిర్మించిన బుద్ధమహా ధ్యాన పిరమిడ్ ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే ఆంజయ్య యాదవ్ , సీనియర్ పిరమిడ్ మాస్టర్ మారం శివ ప్రసాద్ పాల్గొని ప్రారంభించారు.

## సిపిఎం ఆఫీస్ నందు సోషల్ మీడియా మండల సమావేశం



బోనకల్, జూలై 15 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నందు శనివారం సోషల్ మీడియా మండల సమావేశాన్ని మండల కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, మధిర డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ సోమన్న పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రాధాన్యత గురించి, వాటిని ఉపయోగించే విధానం గురించి,సోషల్ మీడియా ద్వారా మన పార్టీని విస్తృత ప్రచారం చేయుట గురించి మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొ%శీ%డపాటి నాగేశ్వరరావు, గుగులోతు పంతు, కొమ్మినేని నాగేశ్వరరావు, పిల్లలమర్రి అప్పారావు,రావినూతల గ్రామ సోషల్ మీడియా కన్వీనర్స్ గుగులోతు నరేష్, జోనబోయిన గురవయ్య, ముష్టికుంట్ల కన్వీనర్స్ బొడ్డుపల్లి కోటేశ్వరావు, విద్యదరి రాము, రామ పురం కన్వీనర్ మేకల ఉపేందర్, చొప్పకట్లపాలెం కన్వీనర్ కిలారు సురేష,,జానకిపురం కన్వీనర్ కుక్కల కోటేశ్వరావు,పెద్ద బీరవల్లి కన్వీనర్ చేడే సాయిబాబు తూటికుంట్ల కన్వీనర్ బత్తిన రాంబాబు నారాయణపురం కన్వీనర్ రావణ వెంకటేశ్వర్లు,,రాపల్లి కన్వీనర్ అచ్చారావ, ఆళ్ళపాడు కన్వీనర్ మర్రి సాయికుమార్ స్టేషన్ బోనకల్ మచ్చ గురవయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు అంబటి జగదీష్ కుమారుని పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూలై 15 (ప్రజాపాలన ప్రతినిధి): చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ కుమారుడు మనోజ్ సాయి ముదిరాజ్ గుండె పోటుతో మరణించారు. విషయం తెలియగానే ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అంబటి జగదీష్ నివాసానకి వెళ్లి మనోజ్ సాయి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి. పల్లె నర్సిగ్ రావ్. గుడి మధుసూదన్ రెడ్డి. కొంపల్లి రవీందర్. వేముల పరమేష్. కొంపల్లి రాజు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ద్వారా ప్రతి నివాసానికి సురక్షిత మంచినీరు

### ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్



మంచిర్యాల బ్యూరో, జూన్ 15, ప్రజాపాలన : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి నివాసానికి సురక్షిత మంచినీరు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్రెడ్డితో కలిసి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని 12 వేల 769 గ్రామాలకు సురక్షిత మంచినీటిని అందిస్తున్నామని, ఐక్యరాజ్యసమితితో పాటు పలు విదేశీ సంస్థలు మిషన్ భగీరథ పథకాన్ని ప్రశంసించాయని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలోని 102 గ్రామపంచాయతీలు, 3 మున్సిపాలిటీల పరిధిలోని 64 వార్డుల వారిగా మిషన్ భగీరథ, గ్రిడ్ పనులను కొనసాగుతున్నాయని, అధికారులు రోడ్ మ్యాప్ నిర్దేశించుకుని ఆగస్టు 15వ తేదీ లోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 283 ట్యాంకుల నిర్మాణం పూర్తి చేసి 67 వేల 163 గృహాలకు 2 లక్షల 62 వేల మంది ప్రజలకు త్రాగునీరు అందించడం జరుగుతుందని, వానాకాలం దృష్ట్యా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్రాగునీరు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం వద్దని, పనుల నిర్వహణలో పని చేయని గుత్తేదారులను తొలగించి క్రొత్తవారిని నియమించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.అ. జ్ఞాన్ కుమార్, ఈ. ఈ. లు అంజన్ రావు, మధుసూదన్, పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రకాష్, ఏ.ఈ.లు, డి. ఈ. లు, మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్చైర్మన్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.పి.లు, జెడ్.పి.టి.సి.లు, సర్పంచ్లు. వివిధ ఏజెన్సీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ పిఎంపీ వైద్యులకు శిక్షణ కొనసాగించి సర్టిఫికెట్ జారీ చేయాలి



ఇబ్రహీంపట్నం జూలై తేది 15 ప్రజాపాలన ప్రతినిధి: టి సి పి ఎం వి ఏ వి రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ ఉక్కుల అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆది, లింగం, జిల్లా నాయకులు నిరయిన్ తదితరులు పాల్గొన్నారు డిమాండే, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హైకోర్టు ఆదేశాల లోబడి %=పీూ,ాపీూ%లకు శిక్షణయిచ్చే అంతలపై ప్రభుత్వం రూపొందించే వివేదిక కమిటీ లో మా యొక్క సంచునం ను భాగ్యరామ్మం తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఒక్క వేదిక సంఘము విజ్ఞప్తి సుదీర్ఘ పోరాటం తర్వాత గ్రామీలు వైద్యుల గుర్తించడం కోసం ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో 1273 జీవో ద్వారా గ్రామీణ వైద్యులు గుర్తింపు కోసం వచ్చిన జీవోన అప్పటి ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేదు తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 428 జీవో ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్ఎంపీ పిఎంపీ వైద్యులకు శిక్షణ కొనసాగించి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రభుత్వానికి వృశింతలు తెలియజేస్తూ. గత 26 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల హక్కుల కోసం గ్రామీణ వైద్యం గుర్తింపు కోసం పోరాడినటువంటి సంఘాలకు ప్రమేయం లేకుండా గాలివాటంగా వచ్చిన సంఘాలతో గ్రామీణ వైద్యులకు గుర్తింపు కోసం వేసిన కమిటీలో చేయడం మూలంగా ప్రభుత్వం ఆశించిన ఫలితాలు నెరవేరవు మొదటి నుండి గ్రామీణ వైద్యుల కోసం పోరాడినటువంటి సంఘాలను గురించి గతంలో డీడీలు కట్టిన వారిని శిక్షణ పూర్తి అయిన వారిని శిక్షణ మధ్యలో ఆగిన వారిని అందరితో పోయిన వారిని మరియు ఇప్పటివరకు వైద్య వృత్తుల కొనసాగుతున్న వారందరికీ శిక్షణ వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చర్యలు తీసుకొని ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నా గ్రామీణ వైద్యులు సమస్యను పరిష్కరించి దాన్ని ప్రతిఫలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొందాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అత్మగౌరవం కోసం స్వయం పాలన కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ వైద్యుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సంఘాలను గాలికి వదిలేయడం మూలంగా ఆత్మగౌరవం దెబ్బతిని ప్రభుత్వం ఇచ్చిన ఫలితం లేకుండా పోతుందని వాస్తవాలను పరిశీలించి గ్రామీణ వైద్యుల కోసం నిర్విరామంగా పోరాడిన సంఘాలను సంఘాల నాయకులను సమన్వయ పరిచి ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా తెలంగాణ రాష్ట్రంలో ఉండుండే గ్రామీణ వైద్యులు అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. గత ఉమ్మడి రాష్ట్రం నుండి ఇప్పటివరకు గ్రామీణ వైద్యుల వృత్తి పరిరక్షణ కోసం పోరాడిన సంఘము తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక వేధిక

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర



మేడిపల్లి, జూలై 15(ప్రజాపాలన ప్రతినిధి):విద్యార్థులు విద్యతో పాటు మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని దేశానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర విద్యార్థులకు సూచించారు. రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థి నాయకుల నియామకోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ అధినేత గౌతం రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థి నాయకుడు మహమ్మద్ ఉద్ ఇక్బాల్ ఖలీద్ మరియు విద్యార్థి నాయకురాలిగా అలేఖ్య కుందు విద్యార్థి బృందానికి నాయకత్వం వహించగా త్రివిధ దళాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల కవాతుతో ఈ కార్యక్రమం ప్రారంభం కాగా ముఖ్య అతిథి సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర వందన స్వీకారం చేసారు. అనంతరం ప్రాచార్యులు డా. సల్లారం నరసింహారెడ్డి 2022-23 సవత్సరంలో జరిగిన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల నివేదికను సమర్పించారు మరియు కొత్తగా నియమితులైన విద్యార్థి నాయకులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గౌతం రెడ్డి వివిధ అంశాలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా స్టీఫెన్ రవీంద్ర విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థి జీవితంలో నాయకత్వం అనేది భావి తరాలకు వారధిలాంటిది అనీ ఆదర్శం సమిష్టి కృషి, జాతీయతా భావం కలిగి ఉండాలని తెలిపారు. గౌతం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం అనేది ఆరోగ్యవంతమైన వాతావరణం కలిగి, బాధ్యతతో కూడిన క్రమశిక్షణ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుర్త నోరియా, శ్యాంమోహన్, అపేందర్ బాబు, మర్రి ఆదిత్యా రెడ్డి, జలగం వెంకటరావు, స్కంద బాలి, డా. సల్లారం నరసింహారెడ్డి, అశ్విని కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసాయినగర్ కాలనీకి ఆర్టీసీ బస్సులను నడిపించాలని కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి డిపో మేనేజర్ కు వినతి



మేడిపల్లి, జూలై15 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25 డివిజన్లోని శ్రీ సాయి నగర్ కాలనీకీ ఆర్టీసీ బస్సులను నడిపించాలని స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దలతో కలిసి చెంగిచెర్ల డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ త్వరలో బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ చారి, కార్యదర్శి ఇబ్రహీం, భాను ప్రకాష్, నాగరాజు, మధుసూదన్, రాజేశ్వరి, లక్ష్మీ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు న్యాయం చేయండి : ఒక సామాన్యుడి ఆవేదన...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):మా భూమి ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు మాకు న్యాయం చేయండంటు ఒక సామాన్యుడి ఆవేదన వ్యక్తం చేసిన ఘటన శ్రీరామ్ నగర్ లో చోటుచేసుకుంది.శ్రీరామ్ నగర్ లోని సర్వే నెంబర్ 128/2,128/3 ని పి. సత్యనారాయణ రాజు నుండి సయ్యద్ మన్సూర్ అలీ 1972లో కొనుగోలు చేశారని ఆయన వద్ద లే అవుట్ 5/68 లో 4 ప్లాట్లు 18,18ఎ,19,19ఎ లను తాము కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకున్నామని మొహ్సిన్ తెలిపారు. అదను చూసి కరోనా కాలంలో తన స్థలంలోకి కొందరు చొరబడాలని చూశారన్నారు. జేసీబీ లాంటి వాహనాలతో తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేశారన్నారు.తాము కోర్టు ను ఆశ్రయించగా కోర్టు తమకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికి వాటిని అమలు చేసే అధికారులు జాప్యం చేశారన్నారు.తమపై వేధింపులు ఆగట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశం లో ఆయన తో పాటు మునావర్, బి వి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



ఇబ్రహీంపట్నం జూలై తేది 15 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) ప్రతిమా సింగ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ప్రతీక్ జైన్ ను భద్రాచలం ఐ.టీ. డీ.ఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో మెదక్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్ గా కొనసాగిన ప్రతిమాసింగ్ ను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ శనివారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

## శాకాంబరీ దేవిగా శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి దర్శనం





మేడిపల్లి, జూలై 15 (ప్రజాపాలన ప్రతినిధి): ఆషాడ మాసం సందర్భంగా రామంతాపూర్ మెయిన్ రోడ్ లో నెలకొన్న శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని కూరగాయలు, ఆకు కూరలతో అలంకరించి శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, దేవాలయ చైర్మెన్ బండారు వెంకట్ రావు, అధ్యక్షులు కోమిరిశెట్టి రమేష్, వాకా నరసింహ రావు, వరకాల స్వామి, గాదె శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రశాంత్. పడిగం నగేష్, వేముల తిరుపత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మామునూరు సర్పంచ్



ఎర్రుపాలెం జూలై 15 (ప్రజాపాలన ప్రతినిధి) మండల పరిధిలోని మామునూరు గ్రామపంచాయతీ బిసి కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు 10 లక్షలు ఎస్ డి ఎఫ్ నిధుల మంజూరులో భాగంగా స్థానిక సర్పంచ్ మారబత్తుల మోహన్ రావు శనివారం సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాధిక కృష్ణారావు, వార్డు సభ్యులు వేల్పుల వాసు బాబు, మల్లారపు భూలక్ష్మి, కోట సురేష్ బాబు ,గ్రామ పెద్దలు గంగారపు ఆంజనేయులు, మల్లారపు శ్రీను, షేక్ మహబూబా, మల్లారపు బాలాజీ, మల్లారం సుబ్బయ్య, వేల్పుల రామకోటయ్య, వేల్పుల లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర్నాటి మాధవరావు దిశ దిన కర్మ హాజరైన పలువురు ప్రముఖులు



మధిర రూరల్ జులై 15 ప్రజా పాలన పతినిధి మండలం పరిధిలో కృష్ణాపురం గ్రామం లో జరుగుతున్న సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ కర్నాటి మాధవరావు సంస్మరణ సభలో పాల్గొని ప్రసంగిస్తున్న ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచికి మారుపేరు ప్రజలు మనసుల్లో ఉండే వ్యక్తిని అనేక సేవా కార్యక్రమాలు సిద్ధాంతంగా నమ్మే వ్యక్తిని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ బెజవాడ రవి వెంకటేశ్వర కర్నాటి రామారావు సత్యనారాయణ రెడ్డి పలువురు వ్యక్తులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ దే..

**కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు కటికి కిరణ్..**



తల్లాడ, జులై 15 (ప్రజాపాలన న్యూస్): ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించి రైతులను అన్ని విధాల ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన తల్లాడలో విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పై అసత్య ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ కు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వీటన్నిటిని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే సండ్ర రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యల విరమించుకోవాలని, లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## కర్నాటి మాధవరావు దశ దిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



మధిర రూరల్ జూలై 15 ప్రజాపాలన ప్రతినిధి :మండల పరిధిలో కృష్ణాపురం గ్రామంలో... సీపీఐ సీనియర్ నాయకులు.కర్నాటి మాధవరావు దశ దిన ఖర్మకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నివాళులర్పించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలికె మాధవరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢంగా సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవలో ఉంటూ పలువురు సేవ చేస్తున్న వ్యక్తిని సిద్ధాంతాలు తో నడిచే వారిని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో.బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు, కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరు వంశీకృష్ణ, చిలువేరు బుచ్చి రామయ్య, ఆదూరి శీను, భనవత్ వెంకటరమణ నాయక్, షేక్ జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, పులిబండ్ల చిట్టిబాబు, పత్తేపరపు సంగయ్య, తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, పగిడిపల్లి డేవిడ్, కోట డేవిడ్, కోట నాగరాజు, ఆదిమూలం శ్రీనివాసరావు, రామారావు, మైలవరపు చక్రి, ఊట్ల రాంబాబు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జన ఆరోగ్య సమితి కార్యక్రమం



బోనకల్ జూలై 15 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 'శనివారం జన ఆరోగ్య సమితి కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా హాస్పటల్ లోఅవసరమైన పరికరాలు, కావలసిన స్టేషనరీ కాంటింజెన్సీ వర్కర్ల జీతాల కొరకు హాస్పటల్ డెవలప్ మెంట్ ఛైరపర్సన్ ఎంపీపీ కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన తీర్మానం చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా సీసనల్ వ్యాధులు, నులిపురుగుల నివారణ ,బోదకాలు రాకుండా మందులు వేసే కార్యక్రమం,మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాలపై మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు.ప్రపంచ డి వాటరింగ్ దినోత్సవం ఈనెల 20వ తారీఖు నుండి ప్రారంభమవుతుందని, దీనిలో భాగంగా1 నుండి 19 సం? పిల్లలకు ఆల్బెంరేడ్ మాత్రలు వేస్తామనీ,మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆగస్టు 17వ తారీఖు నుండి మొదలవుతుందనీ,ఈ కార్యక్రమంలో బోదకాలు నివారణ చర్యలు చేస్తామని, కనీసం 2సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరికి (గర్భిణి పేషంట్ల మినహా) ఆల్బెంరేడ్ మాత్రలు ఇస్తామని, ఆగస్టు 7వ తారీఖు నుండి ఇంటెన్సైడ్ మిషన్ ఇంద్రధనస్సు మొదలవుతుందనీ, ఈ కార్యక్రమంలో 0-5 సం? పిల్లలో వయసుకు తగ్గట్టుగా టీకాలు పడని పిల్లలను టీకాలు వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్, తాసిల్దార్ చివుగుల రమణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ స్రవంతి, ఏ సి డి పి ఓ వీరభద్రమ్మ, బోనకల్ సర్పంచ్ బుక్య సైదా నాయక్, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, రావినూతల ఎంపీటీసీ కందిమల్ల రాధ, స్నేహంజలి మండల సమైక్య అధ్యక్షురాలు సోనీ, సి హెచ్ ఓ పి శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ ఎం దానయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సీనియర్ అసిస్టెంట్ అహ్మద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం

**బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు**

**వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి**



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: శాంతి భద్రతల పరిక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలపైన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గత రెండు సంవత్సరాల(2022 %డ% 2021)ఆరు నెలల కాలంలో (జనవరి నుండి జూన్) నమోదైన కేసులను ప్రస్తుత సంవత్సరం గడిచిన ఆరు నెలల కాలంలో నమోదైన కేసులపైన చర్చించారు. వివిధ పోలీస్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న కేసులను వెంటనే విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. తొమ్మిది సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అగ్రభాగాన నిలిచిందన్నారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. స్టేషన్కు వచ్చే ఇరువర్గాల ఫిర్యాదులను ఇరువురి వాదనల విన్న తర్వాత పారదర్శకంగా సమస్య పరిష్కరించాలని సూచించారు. చట్టాన్ని చేతిలో తీసుకునే హక్కు ఎవరికీ లేదని, వివాదాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. పోలీస్ స్టేషన్కు వస్తే న్యాయం జరుగుతుందని భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నేర దర్యాప్తులో సివిల్, ట్రాఫిక్, సాంకేతిక విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్, సరైన నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్పి ఆనంద రెడ్డి, వనపర్తి సీఐ మహేశ్వర్, కొత్తకోట సీఐ శ్రీనివాస రెడ్డి, ఆత్మకూరు సిఐ శ్రీ రత్నం, జిల్లాలోని ఎస్సైలు, డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గ్రూపులో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**బోనకల్ ఎస్సై బొల్లెద్దు సాయికుమార్**



బోనకల్ జూలై 15: మండలంలో వివిధ రాజకీయ పార్టీల వారు వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే మాటలు, అనుచిత వ్యాఖ్యలు ,రాజకీయ యుద్ధాలు వంటివి చేయకూడదని, అందరూ సామరస్యంగా ఉండాలని,గ్రామాల్లో రాజకీయ లేదా సాధారణ హింస జరగకూడదని, మండలంలో ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలనీ బోనకల్ ఎస్సై బొల్లెద్దు సాయికుమార్ తెలిపారు. శనివారం బోనకల్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులో వివిధ పార్టీల వారు ఒకరికి ఒకరు పోటీగా రాజకీయ పోస్టింగులు పెడితే ఇరువురిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా మండలంలో అక్రమ ఇసుక, మట్టి తోలకాలను ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా తోలకూడదని దీనిని అతిక్రమించినచో ఎంతటి వారిపై నైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడప రాదని, వెంటనే వాటికి నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని లేనిచో అట్టి వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో మైనర్ పిల్లలు వాహనాలు నడపకూడదని, అలా చేసినచో పిల్లల తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలియజేశారు. మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ కింద ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడే విధంగా రోడ్డుకు అడ్డంగా దుకాణాలు ఉ ండకూడదని,వాటిపై త్వరలోనే మండల రెవెన్యూ శాఖ అధికారులు, పంచాయతీ అధికారులతో మాట్లాడి వాటిని తొలగించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో వెంటనే దయచేసి పోలీసు వారికి సమాచారం అందించాలని, ముఖ్యంగా యువత మాదక దవ్యాలకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, పోలీసులు, ప్రభుత్వ అధికారులు చట్టపరమైన విధులను నిర్వర్తించేటప్పుడు వారిని అడ్డుకోవద్దనీ, ప్రభుత్వ అధికారుల విధులను ఆటంకం కలిగినచో వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. కావున మండలంలోని ప్రజలు పోలీసువారికి సహకరించాలని కోరారు.

## జనసేన కార్యాలయం ప్రారంభం



ఎర్రుపాలెం జులై 15 (ప్రజాపాలన ప్రతినిధి): మండల కేంద్రమైన ఎర్రుపాలెం అంబేద్కర్ సెంటర్ సమీపాన%ఇ% గల కార్యాలయాన్ని జనసేన అధికార ప్రతినిధి ఆంధ్ర ప్రదేశ్ ఇన్చార్జి అయినటువంటి అక్కల రామ్మోహన్ (గాంధీ)చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు . అనంతరం మాట్లాడుతూ జనసేన నాయకులు యువకులు, పార్టీ అభిమానులు మన అధినేత ఇచ్చిన ఆదేశానుసారంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం జనసేన మండల అధ్యక్షులు పగడాల జగన్మోహన్రావు, కార్యదర్శి పెండ్లి తిరుపతిరావు, ఉపాధ్యక్షులు గుమ్మ మురళీకృష్ణ, కోశాధికారి పగడాల రామారావు, టౌన్ ప్రెసిడెంట్ మిరియాల నాగేశ్వరరావు , మరియు మధిర నియోజకవర్గం నాయకులు తాళ్లూరి డేవిడ్ ఆంధ్ర ప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా కొండూరు మండలం నాయకులు బత్తిని శ్రీనివాసరావు, అదేవిధంగా మధిర, బోనకల్, చింతకాని ,ముదిగొండ మండల అధ్యక్ష ,కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆలయ కమిటీ సభ్యులు



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా పెబ్బేరు మునిసిపాలిటీ ఏడవ వార్డుకు చెందిన ఎలమర్తి ఆంజనేయులు(33) ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కిష్టారెడ్డిపేట శ్రీ వేణుగోపాల స్వామి ఆలయా కమిటీ సభ్యులు తమ వంతు సహాయంగా ఆ కుటుంబానికి రెండున్నర క్వింటాల్ల బియ్యాన్ని శనివారం అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారితో పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు బోలెద్దుల రాముడు, ప్రధానకార్యదర్శి నాగరాములు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదానం



మధిర జూలై 15 ప్రజాప్షాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు స్థానిక వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు శ్రీమాన్ నాళ్ల సుబ్రహ్మణ్యం ధర్మపత్ని రాజేశ్వరి కుమారుడు మణికంఠ సాయి అఖిల్ ఆస్ట్రేలియా, కీర్తిశేషులు కాలం రాములు ధర్మపత్ని కీర్తిశేషులు భద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీమాన్ కాలం వీరభద్రం, కీర్తిశేషులు మల్నీడి వీరభద్రరావు ధర్మపత్ని యశోద వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## శ్రీనివాస్ సేవలు అభినందనీయం

**ప్రముఖ పారిశ్రామికవేత్త కోన జనార్దన్ రావు**



మధిర రూరల్ జూలై 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడుమధిర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన బ్రాంచ్ లో మేనేజర్ గా పనిచేస్తూ సికింద్రాబాద్ బ్రాంచ్ కి బదిలీ అయిన లోల్ల శ్రీనివాస్ సేవలు అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త కోన జనార్దన్ రావు అన్నారు. బదిలీ అయిన బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ ఈరోజు కోన జనార్దన్ రావు కి నివాసానికి వెళ్ళారు. మధిరలో తనకు పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోనా జనార్ధన్ రావు బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## చేతన ఫౌండేషన్ సేవలు అమోఘం..

**సత్తుపల్లి ఎమ్మెల్యే వెంకటవీరయ్య..**




తల్లాడ, జులై 15 (ప్రజాపాలన న్యూస్):చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న తల్లి లేదా తండ్రి మరియు ఇద్దరు లేని విద్యార్థులకు ( అనాథ, అర్ధ అనాథ విద్యార్థులు) స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు మరియు స్టేషనరీ లను తల్లాడ మండల పరిధిలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ చేతుల మీదగా పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవాస భారతీయులు రవికుమార్, వెనిగళ్ళ రేణుక దంపతులు ,దాతల సహకారంతో వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచి పొట్టేటి సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి నెమ్మకంటి దామోదర ప్రసాద్, ఫౌండేషన్ బృందం దొడ్డ సీతారామయ్య, మాదినేని నరసింహారావు, చంద్రకాని నవీన్, షేక్ రషీద్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## బాలీవుడ్ భారీ స్పై యూనివర్స్ లో మరో స్టార్ హీరోయిన్.?





ఇప్పుడు మన ఇండియన్ సినిమా నుంచి కూడా ఒకో ఇండస్ట్రీ నుంచి ఇంట్రెస్టింగ్ స్పై యూనివర్స్ లు అయితే స్టార్ట్ అవుతున్నాయి. అయితే గతంలో అక్కడక్కడా కొన్ని చిత్రాలు ఇంకో సినిమాలో చిన్న లింక్స్ తో చూపించేవారు కానీ ఇప్పుడు అయితే ఈ సినిమాటిక్ యూనివర్స్ స్పాన్ పెద్దది కావడంతో అన్ని సినిమాలు ఇండస్ట్రీ ప్రేక్షకులు కూడా బాగా ఎగ్జైట్ అవుతున్నారు.అలా మన తెలుగులో ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్, కన్నడ నుంచి ప్రశాంత్ నీల్ యూనివర్స్, తమిళ్ నుంచి లోకేష్ కనగరాజ్ యూనివర్స్ అలాగే బాలీవుడ్ నుంచి అయితే ప్రముఖ నిర్మాత యష్ రాజ్ ఫిల్మ్స్ వారి స్పై యూనివర్స్ ని కూడా అనౌన్స్ చేశారు. అయితే ఈ భారీ చిత్రాల్లో సల్మాన్, హృతిక్, షారుఖ్ ఖాన్ లాంటి స్టార్ హీరోస్ మాత్రమే కాకుండా.. దీపికా పదుకోన్ అలాగే కత్రినా కైఫ్ లాంటి స్టార్ హీరోయిన్స్ తో కూడా సినిమాలు ఉంటాయని టాక్ వచ్చింది. ఇక ఇప్పుడు వీరితో పాటుగా మరో స్టార్ బ్యూటీ ఈ స్పై యూనివర్స్ లో భాగం కావచ్చనే టాక్ వినిపిస్తుంది. మరి ఆమె ఎవరో కాదు ఆలియా భట్ అట. ఇప్పుడు ఈమె కూడా ఈ సెన్సేషనల్ స్పై యూనివర్స్ లో కనిపించనుంది అని ప్రస్తుతం ఆ డెవలప్స్ జరుగుతున్నాయని టాక్.

## రజని స్టైల్ కా రాజా..!




సూపర్ స్టార్ రజనికాంత్ అంటే స్టైల్ కి కేరాఫ్ అడ్రస్ అన్నట్టే. సినిమాల్లో ఆయన వాకింగ్ స్టైల్ డైలాగ్ డెలివరీ డ్యాన్సింగ్ స్టైల్ ఇలా అన్ని నచ్చడం వల్లే ఆయన్ను సూపర్ స్టార్ చేశారు ఆడియన్స్. అసలు కండక్టర్ గా ఉన్న అతను హీరోగా చేసింది కూడా అతని స్టైల్ వల్లే.సిగరెట్ ని అలా స్టైల్ గా తీసుకోవడం వెలిగించడంలాంటివి చూసే కదా రజనికి బాలచందర్ గారు అవకాశం ఇచ్చింది. తన స్టైల్ విషయం లో రజని ఎప్పుడూ ది బెస్ట్ గా ఉంటారు. వెండితెర మీద పాత్ర తాలూఖా ప్రభావం వల్ల స్టైల్ గా కనిపించే రజని.. ఆఫ్ స్క్రీన్ కూడా తన సింప్లిసిటీలో కూడా స్టైల్ గా కనిపిస్తారు.రజని ప్రస్తుతం జైలర్ తో పాటుగా ఐశ్వర్య డైరెక్ట్ చేస్తున్న లాల్ సలాం సినిమా లో నటిస్తున్నారు. ఈమధ్యనే లాల్ సలాం సినిమా షూటింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం వెకేషన్ మూడ్ లో ఉన్న రజనికాంత్ మాల్దీవ్స్ కి వెళ్లారు. చెన్నై నుంచి మాల్దీవ్స్ వెళ్లిన రజనికాంత్ శ్రీలంక ఎయిర్ లైన్స్ లో ప్రయాణించారు. చెన్నై నుంచి మాల్దీవ్స్ క్యాపిటల్ మాలె వరకు వెళ్లారు రజనికాంత్. చెన్నై ఎయిర్ పోర్ట్ లో రజని బ్యాగ్ పట్టుకుని కళ్లజోడు పెట్టుకుని స్టైలిష్ గా కనిపించారు.శ్రీలంక ఫ్లైట్ లో రజనికాంత్ ప్రయాణించడం పై శ్రీలంక ఎయిర్ లైన్స్ తమ సోషల్ మీడియా వేదికగా సంతోషాన్ని వ్యక్తపరచింది. ఇక సినిమాల విషయానికి వస్తే రజనికాంత్ జైలర్ ఆగష్టు 10న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాను నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేశారు. రజని లుక్స్ తో పాటుగా అనిరుధ్ రవిచంద్రన్ మ్యూజిక్ జైలర్ కి ప్రధాన ఆకర్షణ కానున్నాయి. రజని తమిళ హీరోనే అయినా తెలుగు లో కూడా ఆయన స్టార్ క్రేజ్ సంపాదించారు. ఒకానొక దశ లో రజని సినిమా వస్తుంది అంటే ఇక్కడ స్టార్స్ భయపడే రేంజ్ ఉండేది. అయితే క్రమ క్రమంగా రజని మార్కెట్ తెలుగు లో తగ్గుతూ వచ్చింది. వరుస సినిమాలు ఫ్లాప్ అవడంతో తెలుగు డిస్ట్రిబ్యూటర్స్ కూడా రజని సినిమా మీద ఆసక్తి కోల్పోతున్నారు. జైలర్ సినిమా కు ఇంకా తెలుగు బిజినెస్ జరగలేదని టాక్. నిర్మాతలు ఎక్కువ అడుగుతుండగా తెలుగు డిస్ట్రిబ్యూటర్స్ మాత్రం అంత పెట్టే ఆలోచన లో లేదని తెలుస్తుంది. రజని మార్కెట్ తెలుగు లో ఇంత దారుణంగా పడిపోతుందని ఎవరు ఊహించలేదు.

## వరల్డ్ వైడ్ సెన్సేషనల్ ఓపెనింగ్స్ అందుకున్న "బేబి"




లేటెస్ట్ గా మన టాలీవుడ్ లో మంచి బజ్ తో వచ్చిన యూత్ ఫుల్ డ్రామా చిత్రమే "బేబి". దర్శకుడు, రచయిత సాయి రాజేష్ నుంచి వచ్చిన ఈ హార్డ్ హిట్టింగ్ లవ్ డ్రామాలో అయితే ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య లు మెయిన్ లీడ్ లో అయితే నటించారు. మరి ఈ చిత్రం మొదటి షోస్ తోనే సాలిడ్ పాజిటివ్ టాక్ ని తెచ్చుకోగా ఈ చిత్రం అయితే ఒక్కసారిగా బాక్సాఫీస్ దగ్గర ఊపందుకుంది.దీనితో డే 1 కి హౌస్ ఫుల్స్ పడగా ఇప్పుడు అయితే వరల్డ్ వైడ్ గా మొదటి రోజు ఈ చిన్న సినిమా పెద్ద నంబర్స్ నే సెట్ చేసినట్టుగా తెలుస్తుంది. మరి మేకర్స్ చెప్తున్నా నెంబర్ ప్రకారం అయితే 7.1 కోట్ల గ్రాస్ ని ఈ సినిమా నమోదు చేసినట్టుగా తెలిపారు. ఇక దీనితో అయితే సాలిడ్ వీకెండ్ కూడా సినిమాకి ఉందని చెప్పాలి. మరి ఈ సినిమాకి విజయ్ బుల్గానిన్ సంగీతం అందించగా మాస్ మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

## న్యూ ఇయర్ కి వెంకీ నవ్వుల హంగామా..!





టైటిల్ చూడగానే వెంకటేష్ సినిమా ఏదైనా న్యూ ఇయర్ కి రిలీజ్ అవుతుందని డౌట్ రావడం సహజమే.. కానీ ఇక్కడ ప్రస్థావించింది వెంకీ మామ గురించి కాదు వెంకీ సినిమా గురించి. లాస్ట్ ఇయర్ నుంచి టాలీవుడ్ లో రీ రిలీజ్ ట్రెండ్ కొనసాగుతుంది. హీరోల బర్త్ డే సందర్భంగా వారి సూపర్ హిట్ సినిమాలను రీ రిలీజ్ చేస్తూ వాటి ద్వారా వచ్చిన అమౌంట్ ని మంచి కార్యక్రమాలకు వాడుతున్నారు. స్టార్ సినిమాలతో పాటుగా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేసిన కొన్ని సినిమాలు రీ రిలీజ్ అవుతున్నాయి. వాటిలో 3 ఈ నగరానికి ఏమైంది సినిమాలు ఉన్నాయి.తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన ఈ నగరానికి ఏమైంది సినిమా రీసెంట్ గా రీ రిలీజై షాకింగ్ కలెక్షన్స్ రాబట్టుకుంది. స్టార్ హీరో సినిమా వసూళ్లకు ఈక్వల్ గా ఈ సినిమా కలెక్ట్ చేసింది. ఇక అదే దారిలో మరో సూపర్ కామెడీ మూవీ వెంకీ రీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.మాస్ మహరాజ్ రవితేజ శ్రీను వైట్ల కాంబినేషన్ లో వచ్చిన వెంకీ సినిమా రిలీజై 20 ఏళ్లకు దగ్గరగా ఉంది. అందుకే ఈ సినిమాను రీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. వెంకీ సినిమాను డిసెంబర్ 30 31 1 మూడు రోజులు ప్రదర్శించేలా ప్లాన్ చేస్తున్నారు.శ్రీను వైట్ల డైరెక్షన్.. రవితేజ టైమింగ్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. ఇక ట్రైన్ కామెడీ ఈ సినిమాకే హైలెట్ అని చెప్పొచ్చు. ఇప్పటికీ ఈ సినిమాలోని సీన్స్ యూట్యూబ్ లో చూసి ఎంజాయ్ చేస్తుంటారు ఆడియన్స్. రీ రిలీజ్ కి వెంకీ పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. తప్పకుండా న్యూ ఇయర్ కి అందరికి నవ్వులు పండించేలా వెంకీ హంగామా ఉండబోతుందని చెప్పొచ్చు. శ్రీను వైట్ల రవితేజ కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమా రవితేజ కెరీర్ బెస్ట్ మూవీస్ లో ఒకటిగా నిలిచింది.రీ రిలీజ్ సినిమాల హడావిడిలో ఫ్యాన్స్ అత్యుత్సాహం హీరోలకు కొత్త తలనొప్పి తెస్తుంది. వారి ఉత్సాహాన్ని ఆపుకోలేని కొందరు థియేటర్ లో విధ్వంసాన్ని సృష్టిస్తున్నారు. తెరని చించడం క్రాకర్స్ కాల్చడం లాంటివి చేసి రీ రిలీజ్ సినిమా జోష్ ని ఒక ఇబ్బంది కరమైన వాతావరణంగా చేస్తున్నారు. సినిమాను ఇన్నేళ్ల తర్వాత మళ్లీ థియేటర్ లో చూడటం ఎగ్జైట్మెంట్ అనిపించినా థియేటర్ ప్రాపర్టీని చెడగొట్టే పనులు చేయడమన్నది సరైనది కాదని చెప్పొచ్చు.

## 'వ్యూహం'లో జనసేనాని దించేసాడుగా!



వర్మ అంటే పవన్ అభిమానుల కు పడదు. పవన్ అభిమానులంటే వర్మకి పడదు. సోషల్ మీడియా లో ఒకర్ని ఒకరు దూషించుకోవడం పరిపాటే. మధ్యలో వర్మకి మద్దతుగా నిలిచే కొన్ని పాత్రలు సోషల్ మీడియా లో వీడియోల రూపంలో అలా వచ్చి వెళ్లిపోతుంటాయి. అప్పుడప్పుడు వర్మ తీరు పై మెగా బ్రదర్ నాగబాబు కూడా తనదైన శైలి లో విరుచుకుపుడుతుంటారు. అయినా సరే వర్మ ...పవన్ వెంటాడుతూనే ఉంటారు అన్నది వాస్తవం.కొన్ని రోజులుగా వర్మ 'వ్యూహం' సినిమా లో పాత్రల్ని పరిచయం చేస్తోన్న సంగతి తెలిసిందే. జగన్ పాత్ర ను దక్షిణాది నటుడు అజ్మల్ అమీర్ పోషిస్తుండగా.. వైఎస్ భారతి పాత్ర లో మానస రాధాకృష్ణన్ అనే యువతి పోషిస్తుంది. ఇది బయోపిక్ కాదని.. బయోపిక్ ను మించిన రియల్ పిక్ అని ఇప్పటికే ప్రకటించారు. ఆ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. అయితే ఈ కథలో ఏపీ కీలక రాజకీయ నాకులంతా కూడా భాగమే అని తెలుస్తోంది.ఇప్పటికే సినిమా లో చంద్రబాబు నాయుడు పాత్ర ఉంటుందని తేలిపోయింది. ఆయన ఆహార్యంతో కూడిన కొన్ని పోస్టర్లు నెట్టింట వైరల్ అయ్యాయి. తాజాగా వర్మ పవన్ కళ్యాన్ పాత్రని వ్యూహం లో డిజైన్ చేసినట్లు కనిపిస్తోంది. తాజాగా పవన్ కొత్త లుక్ని నెట్టింట వదిలారు వర్మ. ఇందులో పవన్ పాత్ర ధారి తెలుపు దుస్తులు ధరించి.... మెడలో పార్టీ కండువా వేసుకుని...నేల పై పడుకుని పైన ఏవో లెక్కపెడుతున్నట్లు వేలు చూపిస్తున్నట్లు కనిపిస్తుంది.అచ్చంగా పవన్ ఆహార్యంలో ఆ పాత్రని దించేసారు వర్మ. వాస్తవానికి 'వ్యూహం'లో పవన్ పాత్ర ఉండదని చాలా మంది భావించారు. కేవలం చంద్రబాబు.. జగన్ రాజకీయ ఎత్తుగడల కు సంబంధించిన అంశాల్ని హైలైట్ చేస్తున్నారని ప్రచారం సాగింది. కానీ తాజాగా పవన్ లుక్ తో ఆయన పాత్ర సినిమా లో కీలకం అని క్లారిటీ వచ్చేసింది. ఈ పోస్టర్ పై పవన్ అభిమానులు భగ్గుమంటున్నారు. వర్మ పై తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని వర్మ అంతే లైట్ తీసుకున్నారు.

## థమన్ వోకల్స్ తో అదిరిన "బ్రో" సెకండ్ సింగిల్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే యంగ్ హీరో మెగా సుప్రీం సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ చిత్రమే "బ్రో". మరి దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ చిత్రం అయితే మంచి బజ్ అండ్ అంచనాలు సెట్ చేసుకోగా ఇపుడు మేకర్స్ అయితే లేటెస్ట్ గా సినిమా నుంచి రెండో సాంగ్ "జాణవులే" ని రిలీజ్ చేశారు.అయితే మొదటి సాంగ్ కి కాస్త మిక్స్ రెస్పాన్స్ వచ్చింది కానీ ఈ నెక్స్ట్ సాంగ్ అయితే హిట్ అవుతుంది అని చెప్పారు. మరి దీనికి చెప్పనట్టుగా థమన్ అయితే మంచి క్యాచీ ట్యూన్ తో వచ్చాడు అని చెప్పాలి.. పైగా చాలా రోజులు తర్వాత తన వోకల్స్ లో సాంగ్ పాడడం కూడా బాగుంది. ఈ సాంగ్ కి పర్ఫెక్ట్ గా ఉందని కూడా చెప్పొచ్చు. ఇక సాంగ్ లో అయితే సాయి తేజ్ మరియు కేతిక శర్మల కాస్ట్యూమ్స్ కానీ సాంగ్ కి తగ్గట్టుగా చూపించిన లొకేషన్స్ బాగున్నాయి. మొత్తానికి బ్రో నుంచి ఒక మంచి సాంగ్ ఇపుడు వచ్చింది.

జై భీమ్

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే

ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%,SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్ధిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్ధతు.

శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989